honeybee.org
Vol-12 Issue-2
వెల : రూ. 20/-

సంపుటి 12 సంచిక 2 జనవరి - ఫిబ్రవరి 2024

# పల్లెసృజన

www.pallesrujana.org

గ్రామీణ సృజనా శక్తికి వెలుగుదారుల వేదిక












'హనీబీ' ప్రేరణ గొలిపే కథలు

# సమస్య పరిష్కారం తెలుపు నలుపులకు అతీతం



మణిపూర్ లోని చూర్‌చంద్‌పూర్‌లో ఉన్న సంఘు మౌన్ ఇన్ పాఠశాలలో కలిసి మెలిసి, భుజాలు భుజాలు కలిపి ఆడుకునే "కూకి", "నాగా" పిల్లలను కలిసి దాదాపు ఒక దశాబ్దం అయింది. మేము గతంలో మా 30వ శోధయాత్ర లో భాగంగా ఈ ప్రాంతాన్ని దర్శించినపుడు ఈ పిల్లలను కలిశాం. ఇక్కడ కూకి మహిళా యూనియన్ 90వ దశకం చివరలో ఈ ప్రాంతంలో జరిగిన దమనకాండ లో అనాథలైన పిల్లలకు ఆశ్రయమిచ్చి, వారి బాగోగులు చూస్తున్నారు. ఆనందకరమైన విషయం ఏమిటంటే అక్కడి పిల్లలు వారి చరిత్రను గుర్తు పెట్టుకున్నారు కానీ, వారి మనస్సుల్లో మాత్రం ఎటువంటి ప్రతీకార భావమూ లేదు.

సరిగ్గా దశాబ్దం తర్వాత యునైటెడ్ నేషన్స్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం, కొలంబియా లో భాగంగా భొగొటాలో ఒక కార్యశాలలో పాల్గొనటం జరిగింది. 10 సంవత్సరలకి పూర్వం మణిపూర్‌లో జరిగిన అనుభవమే ఇక్కడా ఎదురవుతుందని అనుకోలేదు. మాతోపాటు పాల్గొన్న సహచరుల్లో ఒకరు తనకు ఎదురైన సంఘటనను మాకు వివరించారు. "కొలంబియాకు చెందిన ఒక బాలిక తన వయసే ఉన్న ఒక అబ్బాయిని చూపిస్తూ, మేమిద్దరం పాత స్నేహితులం. ఆమధ్య జరిగిన హింసాత్మక సంఘటనలలో ఇతని మామయ్య మా నాన్నగారిని హత్య చేశాడు. ఆ సంఘటన ఇద్దరమూ చూశాము. అయినా మా ఇద్దరి స్నేహంలో ఎటువంటి మార్పూ లేదు. సంఘటనలు వేరు, స్నేహం వేరు" అన్నదట!

పది సంవత్సరాల వ్యత్యాసంలో ప్రపంచం లోని రెండు వేర్వేరు ప్రాంతాల నుంచి కఠినమైన, బాధాకరమైన పరిస్థితులను ఎదుర్కొన్నా, వాటి ప్రభావం తమమీద పడకుండా ఉండగలిగిన వ్యక్తులను కలవటం ఆశ్చర్యం వేసింది. ఈ రెండు కథలను వింటే విచిత్రం అనిపించింది. మనం వినని కథలు ఎన్ని ఉన్నాయో మనకు తెలియదు. ఈ కథలు కాల్పనికం కావు. నిజమైన మనుషులకి, నిజంగా జరిగిన అనుభవాలు.

నాది సరైన మార్గం, కాదు నాదే సరైన మార్గం అని తెలుపు నలుపులంత ఖచ్చితంగా గిరి గీసుకుని ఆలోచించకుండా, ఒక్క అడుగు ముందుకు వేసి, తెలుపు నలుపు రంగులు కలిసిన బూడిద రంగులో ఆలోచిస్తే అనేక సమస్యలకి చర్చల ద్వారా సమాధానాలు, భిన్నాభి ప్రాయాలు ఉన్నపుడు ఏకాభిప్రాయం సాధించే అవకాశాలు మెరుగు పడతాయి. కక్షలు, కార్పణ్యాలు మరిచి ప్రేమానురాగాలు పంచ గలుగుతాం...... కాదంటారా?

**- హనీబీ (34(3), జులై - సెప్టెంబర్ 2023.**

సంపుటి-12 సంచిక - 2 జనవరి - ఫిబ్రవరి 2024

# పల్లెసృజన

పల్లెసృజన, 102, వాయుపురి,
సైనిక్‌పురి పోస్ట్, సికింద్రాబాద్- 500 094.
ఫోన్ : 040-40253096, 98660 01678
E-mail : president@pallesrujana.org,
Visit :www.pallesrujana.org

**సంపాదకవర్గం**

ప్రధాన సంపాదకులు :
బ్రిగేడియర్ (రిటైర్డ్) పోగుల గణేశం

సంపాదకులు :
జమ్మలమడక శశిమోహన్

ఉప సంపాదకులు :
పల్లె వీర రాఘవ రెడ్డి

సలహాదారులు :
ప్రొ. అనిల్ గుప్త
పి. చంద్రకాంత్ శర్మ
జాగర్లమూడి దుర్గాప్రసాద్
జమ్మలమడక శ్రీకర్
డా. కల్పనా శాస్త్రి

డిజైనింగ్ & ప్రింటింగ్ :
నరేంద్ర గ్రాఫిక్స్, హైదరాబాద్.
ఫోన్ : 81257 99904,
E-mail : narendragrafixhyd@gmail.com

**Rs. 200/-**
**for 1 year Subscription**

## ఈ సంచికలో.....

* చిన్న కమతాలను లాభకరంగా చేసిన మునిరత్నం నాయుడు వ్యవసాయ విధానం - 4
* మగ్గంపై నేసిన బట్టను మడత పెట్టే నమూనా యంత్రం తయారు చేసిన స్కూలు విద్యార్థి హేమంత్ - 8
* జాతీయ అవార్డు పొందిన గ్రాస్‌రూట్స్ ఇన్నోవేషన్లు - 10
* పునాది స్థాయి ఇన్నోవేషన్లతో గ్రామీణ యువతకు స్వయం ఉపాధి - 13
* 'జి-20' 'సి-20' 'లైఫ్' అంతర్జాతీయ శిఖరాగ్ర సమావేశ సమ్మతులు - 18
* సోలార్ కంచెలు వద్దు - జీవ కంచెలు ముద్దు - 19
* పల్లె జ్ఞానం - 22
* 25 కిలోల కాలీఫ్లవర్ పండించి 'పద్మశ్రీ' అందిపుచ్చుకున్న సామాన్య రైతు 'జగదీష్ ప్రసాద్ పారిఖ్' - 24
* ఎన్ఐఎఫ్ వారి 'ఫెస్టివల్ ఆఫ్ ఇన్నోవేషన్ & ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ (ఫైన్-2023) పురస్కారాలు - 26
* ఆయుర్వేద జ్ఞాన మథనం - 29
* స్పందన - 31

**కవర్ లోపలి పేజీల్లో ...**

"సమస్య పరిష్కారం తెలుపు నలుపులకు అతీతం"
'హనీబీ' ప్రేరణ గొలిపే కథ
రైతుల కొరకు రైతులు తయారు చేసిన ఇన్నోవేషన్లు

**మధ్య పేజీలో :**

జనవరి - ఫిబ్రవరి 2024 లో జరిగిన 'పల్లెసృజన' విశేషాలు

Printed, Published and Owned by **P. Ganesham** and Printed at **M/s Narendra Grafix,** 1-5-1055/2/14, Saibaba Nagar, Old Alwal, Secunderabad, Medchal- Malkajgiri Dist. - 500010.Telangana State and Published at 102, Vayupuri, Sainikpuri Post, Malkajgiri Mandal, Medchal- Malkajgiri Dist. -500094. Telangana State, Editor : **J. Sesimohan.**

**HoneyBee Regional Collaborators & Publications**

**Honey Bee (English)**
AES Boys Hostel Campus, Near Gujarat University Library & SBI Bank, Navrangapura, Ahmedabad - 380 009 Gujarat, India.
Phone: 91-79-27912792, Fax: 91-79-27913293 Email: honeybee@sristi.org

**Karshakan Samsarikkatte (Malayalam)**
Fr Hubby Mathew
Peermade Development Society,
Peermade, Idukki - 685531,
Kerala hmathew@gmail.com

**Nam Vali Velanmai (Tamil)**
Mr P Vivekanandan
45, T P M Nagar,Virattipathu,
Madurai - 625010 Tamil Nadu
vivekseva@gmail.com

**Palle Srujana (Telugu)**
Brig Pogula Ganesham VSM (Retd)
102, Vayupuri, Sainikpuri Post
Secunderabad-500 094 Telangana.
president@pallesrujana.org, www.pallesrujana.org

**Loksarvani (Gujarati)**
SRISTI, P O Box No.15050
Ambawadi Ahmedabad - 380015 Gujarat
loksarvani@sristi.org

**Sujh-Bujh Aas Paas ki (Hindi)**
SRISTI, P O Box No.15050
Ambawadi Ahmedabad - 380015 Gujarat
loksarvani@sristi.org

# ప్రజా సమూహాలు - సముచిత నిర్ణయాలు



అనాదిగా మానవులు, జీవజాతులు, గ్రామాల్లో సమూహాలుగా మనుగడ సాగించాయి. కలిసి ఉండటం కారణంగా సంఖ్యాబలం, కట్టుబాట్లతో కూడిన జీవన విధానం, సామాజిక న్యాయం, దూరదృష్టితో అందరికీ మేలు కలిగే విధంగా నిర్ణయాలు చేయటం, వాటిని ఇబ్బందులు లేకుండా అమలు చేయటం సాధ్యమైంది. ఇదంతా చరిత్రలోని ఉదాహరణల ద్వారా మనం తెలుసుకొన్నది, నేర్చుకున్నది. సమూహాలుగా జీవించటం వలన స్వయం సమృద్ధి సాధించటం సాధ్యపడేది. దీనికి వర్ణ వ్యవస్థ బాసటగా ఉండి, అంతర్గత పాలనకు, స్వయం సమృద్ధికి తోడ్పడింది. ప్రజలు తమ అవసరాలకు తగినంత వనరులనే వాడటం, ప్రకృతిని దుర్వినియోగం చేయకుండా ఉండటం, అందరి అవసరాలు కాలానుగుణంగా తీరిపోవటం, చాలా కాలం వరకు వ్యవసాయం చేయకుండానే కేవలం ప్రకృతి తన సహజ లక్షణమైన 'పునరుత్పత్తి' ద్వారా మానవుల, పశువుల ఆహారపు అవసరాలు తీరిపోవటం, ప్రకృతి వనరులపై ఆధారపడి వున్న సమూహాలకు దానిని రక్షించుకొని, పెంపొందించుకొనటానికి తమ విజ్ఞత, సాంప్రదాయ జ్ఞానం వాడుకొని బాధ్యతాయుత జీవనం సాగించారని తెలుస్తోంది. ఈ సామూహిక జీవన విధాన ప్రభావం మన చరిత్రపై చాలా ఉందని చరిత్రకారులే ఒప్పుకున్న సత్యం.

కానీ, ఆధునిక సమాజంలో ఈ సామూహిక జీవన విధాన ప్రాముఖ్యత తగ్గుతూ వచ్చింది. ప్రభుత్వాలు ఏర్పడటంతో స్థానిక పరిపాలన క్రమక్రమంగా ప్రజల నుండి దూరం అవుతూ వచ్చింది. సమూహాలకు తమకు కావలసిన అవసరాలను తీర్చుకొనటానికి తప్పనిసరైన నిర్ణయాలు కూడా తీసుకొనే అవకాశం వారికి దక్కకుండా పోవటంతో, సమూహాలు తమ ప్రాముఖ్యతను కోల్పోయాయి. పర్యవసానంగా గుంపులుగా కలిసి మెలిసి చేసుకునే నిర్ణయాల వల్ల వచ్చే లాభాలకి ప్రజలు దూరమవుతూ పోయారు. తమ ప్రతి అవసరానికి కావలసిన నిర్ణయాలు చేయటానికి ఇతరులపై అంటే ప్రభుత్వం, దాని యంత్రాంగంపై ఆధారపడవలసి వచ్చింది. సమూహాల్లోని పెద్దలు, నాయకులు విజ్ఞతతో ఇచ్చే సలహాల అవసరం తగ్గిపోవటంతో వారిపై నిర్లక్ష్యం, ప్రభుత్వ దుర్వినియోగానికి దారి తీసింది. ఇంతకు ముందు సహజంగా సమూహాలకి, వారి నాయకుల వల్ల కలిగిన ఐకమత్యం, సంఘటిత శక్తి, ధైర్యం, సాహసం మొదలైనవి ఆ నాయకులు ఇప్పుడు తమ గుంపు కొరకు కాకుండా, తమను ఆదరించిన (బయటి) ప్రభుత్వాలు దానిని తయారు చేసే రాజకీయ శక్తులకి వినియోగించటం ప్రారంభించారు. ఇదే అదనుగా రాజకీయ శక్తులు అనేక రకాలుగా కులం, భాష, వర్ణం పేర్లతో విడదీసి, తమ స్వార్థ ప్రయోజనాలకి వాడుకుంటూ, మళ్ళీ వాళ్ళు కలిసి సమూహాలుగా ఏర్పడకుండా చూస్తున్నారు. ఈ విధంగా జన సమూహాలు నిర్వీర్యం అయ్యాయి. ప్రతిదానికి ప్రభుత్వంపై ఆధార పడటం ప్రారంభించటంతో, సమూహాల శక్తి, వాటికున్న ప్రాముఖ్యత, ప్రాబల్యం స్థానికులుగా తమ స్వశక్తితో, తమ అవసరాలను తీర్చుకోవచ్చు అన్న ఆలోచన, సాంప్రదాయ పరిరక్షణా పద్ధతులు కోల్పోయాయి. ప్రజలు నిర్వీర్యులై, నిస్సహాయులుగా మిగిలిపోయారు.

పల్లెసృజన ప్రయాణంలో ఇలాంటి నిర్వీర్య జనాలు ఎంతో మందిని గ్రామాల్లో

చూడటం జరిగింది. దీంతో ప్రజలు వారి కష్టాల నివారణకై ఎవరిని అడగాలో, ఎవరిని బాధ్యులను చేయాలో తెలియక, నాయకులు కూడా సహకరించకపోవటంతో, ఏం చేయాలో తెలియక సతమతమై అయోమయ పరిస్థితుల్లో జీవితాలను కొనసాగిస్తున్నారు. సమూహ నాయకత్వాలు ముందుకు వచ్చి, వారి సమస్యలను పరిష్కారించుకునే లక్షణాలు కనిపించడం లేదు.

ఈమధ్య సిరిసిల్ల పట్టణానికి పల్లెసృజన బృందం వెళ్ళి అక్కడి ప్రధానమైన వృత్తికారులైన నేతన్నలు, వారి కుటుంబాలతో చర్చలు జరిపే అవకాశం వచ్చింది. వారు తమ వృత్తి నిర్వహణలో అనుభవిస్తున్న కష్ట నష్టాలను మాకు వివరించారు. వాటి పరిష్కారాలను ప్రభుత్వాలు, రాజకీయ నాయకులు చేపట్టాలని ఆశిస్తున్నారు. అంతవరకు వేచి చూస్తూ బాధతో కాలం గడుపడానికి సిద్ధంగా ఉన్నారు. కాని, చిన్నారులు, స్కూలు పిల్లలు అలా కాకుండా ఏమన్నా చేయాలన్న తపనతో ఇన్నోవేషన్లు చేస్తున్నారు. అలాంటిదే 'హేమంత్' చేసిన 'ధాను మడత పెట్టే యంత్రం'. ఆతను తన తల్లి కష్టాన్ని తగ్గించడానికి తానే ఒక చిన్న నమూనా మడత యంత్రాన్ని విజయవంతంగా అందరికీ ప్రదర్శించాడు. ఈ సమస్య సిరిసిల్లాలో వేలాది మంది చేనేతకారులు అనుభవిస్తున్నారు. కాని, వారిలో ఏ మాత్రం సఖ్యత, సామూహిక భావం తో పాటు సలహో ఇచ్చే నాయకత్వ లోపం వల్ల ముందుకు సాగలేక పోతున్నారు. హేమంత్ ప్రదర్శించిన ఇన్నోవేషన్ అభివృద్ధికి అందరూ కలసి కొంత ధనం సేకరించి, సామూహికంగా తమ సమస్యను తామే సగర్వం గా పరిష్కరించు కోవాలన్న ఉత్సాహం, ఉత్తేజం వారిలో కనిపించలేదు. చేయలేక కాదు, చేయాలన్న తపన, తమలోని సామూహిక శక్తిని గుర్తించక పోవడం, ఎవరు ముందుకు రావాలన్న అయోమయం వీరిని బాహ్య వ్యవస్థపై ఆధార పడటానికి దారి తీస్తున్నది. మునుపటిలా తమంతట తాము సామూహిక శక్తితో సమస్యను పరిష్కరించుకోవాలన్న ఆలోచన వీరికి ఎప్పుడు వస్తుందో.

ఈ సందర్భంలో పల్లెసృజన పాఠకులతో సామూహిక శక్తిపై ఒక అద్భుత ఉదాహరణ పంచుకోవాలని ఉంది. మీకందరికీ తెలిసిన చింతకింది మల్లేశం ఆవిష్కరణ "లక్ష్మి ఆసుయంత్రం" పోచంపల్లి ఇక్కత్ నేత సమూహాలకు ఎంతగానో ఉపయోగపడింది. ఆసు యంత్రం ఆవిష్కరణను సక్రమంగా ఉపయోగించారు పోచంపల్లి నేతకారులు. ఊహించలేనంత ఆర్థిక, సామాజిక, వ్యక్తిగత లాభాలను పొందారు. రెండు దశాబ్దాలుగా ఏ ప్రభుత్వ ప్రమేయం లేకుండా, ప్రజలే ఆసుమిషన్ వల్ల కలిగే లాభాలను సంపాదించు కున్నారు. సమయం మిగలటంతో గతంలో ఆసు పోసే స్త్రీలు, ఇప్పుడు విద్యాభ్యాసానికి వెళ్తున్నారు. మాస్టర్ నేతకారులు 4-6 మగ్గాల నుండి 80-100 మగ్గాల స్థాయికి పెరిగి, వారితో పాటు అందిరకీ లాభాలను పంచుతున్నారు. యంత్రాల వల్ల పోచంపల్లి చీరల పరిశ్రమ ఊహకి మించిన విధంగా లాభాల బాటలో ముందుకు సాగుతోంది. ఆదాయం పెరగటంతో ఆ సమాజం ఇంకా ఎన్నో లాభాలు అనుభవిస్తోంది. ఇదంతా నేతకారులు తమంతట తాము చేసుకున్నదే కాని, ప్రభుత్వాలు చేసినవి కావు. ఇది కేవలం ఉదాహరణలుగా చెప్పుకోవటానికే పరిమితం చేయకుండా, అవసరమున్న ప్రతి సమాజం ప్రభుత్వం మీద ఆధార పడకుండా, కొద్దిపాటి ఐకమత్యంతో, సామూహిక బలంతో, ముందుచూపుతో తమ అవసరాలను తామే తీర్చుకునే ప్రయత్నాలు ప్రారంభించాలి.

18 సంవత్సరాల 'పల్లెసృజన' పత్రిక ప్రయాణంలో వాలంటీర్లు వెతికిన, గ్రంథస్తం చేసిన ఎన్నో అద్భుత ఇన్నోవేషన్లను మీతో పంచుకోవటం జరిగింది. నూతన పాఠకులకు పాత ఇన్నోవేషన్లను పరిచయం చేయాల్సిన అవసరాన్ని గుర్తించి, ఈ సంచిక నుండి వాటిని తిరిగి, దానివల్ల సమాజానికి జరిగిన మార్పులను జత చేసి ప్రచురిస్తున్నాం. ముందుగా 'మునిరత్నం' నాయుడు గారి కథతో ఈ ప్రక్రియ ప్రారంభిస్తున్నాం.

చిన్నారుల పరీక్షలు, వ్యవస్థల ఆర్థిక వ్యవహారాలు, రాబోతున్న సాధారణ ఎన్నికలు ఇవన్నీ మనల్ని ఏవిధంగా ప్రభావితం చేసినా, మీరుమాత్రం శాంతంగా, ఆరోగ్యంగా ఉండాలని మనసారా కోరుతూ.....

భవదీయ

బ్రిగేడియర్ పోగుల గణేశం (రిటైర్డ్)

# చిన్న కమతాలను లాభకరంగా చేసిన
# ఆదర్శ రైతు 'మునిరత్నం నాయుడు' వ్యవసాయ విధానం



- పల్లె వీరరాఘవ రెడ్డి

ప్రకృతి మనకి ప్రసాదించిన అన్ని వనరులకి మూలం 'భూమే'. కానీ ఒక విధంగా చెప్పాలంటే వ్యవసాయంలో దానిని కర్కశంగా వాడుకుంటున్నాం. దీని కారణంగా అది తన సారాన్ని శాశ్వతంగా కోల్పోయే ప్రమాద దశకు చేరుకుంటోంది. అదే జరిగితే మనందరికి తిండి దొరకని పరిస్థితి వచ్చే ప్రమాదం పొంచివుంది. కనుక ఈ దశలోనే వ్యవసాయం చేస్తూ దాని వాసి తగ్గకుండా కాపాడుకోవటం మన కనీస ధర్మం.

మన వ్యవసాయ విధానాలను మార్చుకుని 'జీరో బడ్జెట్ వ్యవసాయం' గురించి చెప్పేందుకు పత్రికలు, వ్యవసాయాధికారులు, అనేక స్వచ్ఛంద సంస్థలు విశేషంగా ప్రాచుర్యం కల్పించే ప్రయత్నం చేస్తున్నాయి. రసాయనిక ఎరువులను విచ్చలవిడిగా వినియోగించేలా ఆ ఎరువుల తయారీ పరిశ్రమలు చేసిన వ్యాపార ప్రకటనలను నమ్మి మోసపోయిన రైతు తమ పొలాలను నిర్వీర్యం చేయటంతో పాటు, వాతావరణ కాలుష్యాన్ని తారాస్థాయికి తీసుకు వెళ్ళటంలో తనకు తెలియకుండానే రైతు కారణభూతుడు అవుతున్నాడు. అంతేకాక నేడు మనుషుల ఆరోగ్య పరిస్థితి ఇంత దయనీయ స్థితికి చేరటానికి కారణం కూడా ప్రధానంగా ఈ రసాయనిక ఎరువులు, క్రిమి సంహారక మందులే అన్నది నిర్వివాదాంశం.

ఇటువంటి పరిస్థితి నుంచి సమాజానికి మేలు చేయటంతో పాటు, రైతు ఇంకా అప్పుల ఊబిలో కూరుకు పోకుండా, ఇతరులపై ఆధార పడకుండా స్వయం సమృద్ధి సాధించేందుకు తనదైన శైలిలో శ్రమించి ఎందరో రైతులకు ఆదర్శప్రాయుడు అయ్యాడు చిత్తూరు జిల్లాకు చెందిన 'మునిరత్నం నాయుడు'.

ఈయన గురించి చెప్పాలంటే తిరుపతి జిల్లా, తిరుపతి రూరల్ మండలం, కస్తూరి కండ్రిగ గ్రామానికి చెందిన 74 సంవత్సరాల పాలడుగు మునిరత్నం నాయుడు. వీరికి ఇద్దరు మగబిడ్డలు. మొదటివాడు పి. లోకేష్ హైదరాబాద్‌లో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా స్థిరపడగా, రెండవ వాడు మహేష్ అమరావతిలోని ఒక కర్మాగారంలో ఎలక్ట్రీషియన్‌గా పని చేస్తూ ప్రమాద వశాత్తు మరణించాడు. అంతకుముందు నుంచే వ్యవసాయం చేస్తున్నా ఆ జ్ఞాపకాలను మరిచేందుకు నాయుడు గారు తన పూర్తి ధ్యాసనంతా వ్యవసాయంపైనే కేంద్రీకరించారు.

మునిరత్నం నాయుడుకు భార్య కునుమ కుమారి వ్యవసాయంలో చేదోడువాదోడుగా వుండటమే కాదు, ఆయన సేంద్రియ వ్యవసాయ ప్రచార నిమిత్తం వివిధ స్వచ్ఛంద సంస్థలు, ప్రభుత్వ సంస్థల ఆహ్వానం మేరకు వ్యవసాయ శిక్షణా కార్యక్రమాలకు వెళితే ఆమే స్వయంగా వ్యవసాయాన్ని తన భుజాలపై వేసుకుని చేస్తుంటుంది.

మునిరత్నం నాయుడు మూడు రకాల వ్యవసాయాలను చేశాడు. పాత కాలపు వ్యవసాయం, రసాయనాలతో వ్యవసాయం మరియు సేంద్రియ వ్యవసాయం.

తన వ్యవసాయ జీవితాన్ని గురించి మునిరత్నం నాయుడు మాటల్లోనే విందాం..... నాకు తెలిసి 1962 నుండి రసాయనిక ఎరువుల వాడకం ప్రారంభమయ్యింది. అంతకు ముందు సేంద్రియ వ్యవసాయమే చేసేవారు. ఆ రోజుల్లోనే ఎకరాకు 35 బస్తాల ధాన్యం పండేది. 62 తర్వాత రసాయనిక ఎరువు వచ్చాయి. అన్నారాయన.

మొదట్లో అలా పండించినా ఏయేటికాయేడు ఈ కాంప్లెక్స్ ఎరువుల పెట్టుబడి పెరగుతోంది కానీ దిగుబడి మాత్రం అంతే వుండటంతో పాటు వీటివల్ల పంటకు రోగాలు పెరిగి ఎరువులతో పాటు పురుగు మందులు కూడా వాడాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇలా ఖర్చులు పెరుగుతూ చివరికి 90 రూపాయలు ఖర్చు చేస్తే వంద రూపాయల దిగుబడి వచ్చేది అంటే కేవలం 10 శాతం మాత్రమే రైతుకి మిగిలేది. చెఱుకు పంట మొదట్లో 60 టన్నులు వచ్చేది రాను రాను 40 టన్నులకు



దిగుబడి పడిపోయింది. ఇలాంటి పరిస్థితుల్లో ఒకసారి 'వెల్ఫేర్ ఆర్గనైజేషన్ ఫర్ రూరల్ డెవలప్‌మెంట్' (వర్డ్) సంస్థ వారు మా గ్రామాన్ని సందర్శించినప్పుడు ఆయన "నాయుడు గారు మీకు వర్మీ కంపోస్టు ఎరువును ఇస్తాము. ఒక్క 10 సెంట్లలో మేము చెప్పినట్లుగా సేంద్రియ వ్యవసాయం చేసి చూడండి" అని సలహా ఇచ్చారు. సరే ఇదీ చూద్దామని ఒక అర ఎకరంలో రసాయనాలు వాడకుండా కేవలం సేంద్రియ పద్ధతిలో వ్యవసాయం చేయగా దిగుబడి కాస్త తగ్గినా, ఖర్చు బాగా తక్కువై, కాయ నాణ్యత, నిలువ సామర్థ్యం కూడా పెరగటం గమనించాడు.

నాటి నుండి ఇప్పటి వరకూ తిరుపతి వ్యవసాయ శాఖలో తనకి అంతో ఇంతో పలుకుబడి, పేరు రావటానికి కారణం ఈ సేంద్రియ వ్యవసాయమే అంటున్నాడు మునిరత్నం నాయుడు. అప్పటినుండి 2007 వరకు వర్మీ కంపోస్టు తోనే మొత్తం వ్యవసాయం చేశాను. 2008లో "సుభాష్ పాలేకర్ గారి జీరో బడ్జెట్ వ్యవసాయం" గురించిన శిక్షణా తరగతులకు వెళ్ళి వచ్చిన తర్వాత ఆయన చెప్పిన విధానం బాగా నచ్చి, అప్పటినుండి జీరో బడ్జెట్ వ్యవసాయం చేయాలని నిర్ణయించుకొని తనకున్న 4 జెర్సీ ఆవులను అమ్మి రెండు నాటు (దేశీయ) ఆవులను కొన్నాడు.

దానికి కారణం సేంద్రియ వ్యవసాయంలో నాటు ఆవుదే ప్రధాన పాత్ర. ఎందుకంటే నాటు ఆవుకి 'మూపురం' వుండటం వలన అది సూర్యరశ్మిని లాక్కోవటం వల్ల ఆవు వ్యర్థాలలో న్యూట్రిన్స్ శాతం ఎక్కువ అంటారాయన. పచ్చిమేత తిన్న నాటు ఆవు పేడను గట్టిగా వేస్తుందని, అదే జెర్సీ ఆవు పేడను పుర్రుగా వేస్తుందని అంటారు. దానికి కారణం చెపుతూ నాటు ఆవులు ఒకసారి తిన్న ఆహారాన్ని మళ్ళీ నెమరు వేసుకుంటాయని, జెర్సీ ఆవులకు నెమరు వేసుకునే అలవాటుగానీ, శక్తి గానీ లేవు అంటారాయన. అంతేగాక, ఒక జెర్సీ ఆవుకు వేసే మేతతో రెండు నాటు ఆవులను పోషించవచ్చు అంటారు. తనవద్ద వున్న ఆవుల వ్యర్థాలతో జీవామృతం, ఘన జీవామృతం, పంచగవ్యలను తయారు చేసుకోవటంతో పాటు ఆవు మూత్రంలో ఎన్నో రకాల క్రిమి సంహారకాలను తయారు చేసుకోవచ్చునని చెప్పారాయన.

పొలాన్ని దుక్కి దున్నటానికి ముందు భూమిపై జీవామృతం వేస్తారు. దానినే పంటలపై కూడా కల్లాపిలా చల్లుతారు. చాలామంది జీవామృతాన్ని వడపోసి స్ప్రే చేస్తారు. కానీ నేను వడపోయకుండానే నేరుగా పంటపై కల్లాపిలా చల్లుతాను అంటారాయ. రైతు అనేవాడు ముఖ్యంగా మిశ్రమ పంటలను వెయ్యాలని, ఉదా. వంకాయలు మాత్రమే పండిస్తే పంట కాలం మొత్తంలో ఒక్కోసారి 20 రూ. కిలో వస్తుందని, మరోసారి 5 రూ. కూడా కిలోకి రావని అలాంటి సమయాల్లో ఒకే పంటను వేసుకుని నష్టపోకుండా పొలంలో ఒక వరుస వంకాయ, ఒక వరుస బెండ, ఒక వరుస చిక్కుడు, మరో వరుస కాకర ఇలా మరలా మరలా పొలమంతా వేస్తే రైతు ఒడిదుడుకులను తట్టుకోవటమే కాక ఎప్పుడూ ఏదో ఒక కూరగాయను మార్కెట్‌కు తరలిస్తుండటం వల్ల ఆ డబ్బుతో తనకున్న మిగతా పొలంలో చెరకు, వరి లాంటి పంటలపై పెట్టుబడిగా వినియోగిస్తే యేడాది చివరలో ఆ పంటపై వచ్చిన ఆదాయం మొత్తం నికరంగా మిగులుతుందని. ఇలా చేస్తేనే రైతు అభివృద్ధి చెందుతాడని అంటున్నారు. తనకున్న 4 ఎకరాల పొలంలో ఎప్పుడూ అర ఎకరం కూరగాయలకే కాటాయిస్తానని, వాటిపై వచ్చిన డబ్బుతో మిగతా పొలంలో చెఱకు పండిస్తానని అన్నారు మునిరత్నం నాయుడు.

పొలంలో అప్పుడప్పుడూ 'అగ్నిహొత్రం' కూడా చేస్తారు. సూర్యోదయం, సూర్యాస్తమయాల్లో అగ్నిహొత్రం చేస్తే పంటలకు ఎంతో మంచిదని అంటారు. పూర్వం రాజులు యాగాలు చేసిన తర్వాత యాగఫల బూడిదను పొలాల్లో చల్లించేవారని అంటారు. "సూర్యోదయ, సూర్యాస్తమయాల్లో రెండు మూడు రోజుల పాటు పొలంలో అక్కడక్కడా ఆవు పేడతో చేసిన నుగ్గులను కుప్పగా పోసి, వాటిపైన బియ్యం, ఆవునెయ్యిలను వేసి, వెలిగిస్తే వాటినుండి వచ్చే పొగ భూమిని తాకి, అందులో శత్రు కీటకాలన్నీ నశిస్తాయి, మిత్ర కీటకాలకు మేలు జరుగుతుంది. పొలం సేంద్రియ పద్ధతికి మార్చుకునేందుకు ఇది ఉత్తమైన కార్యం. ఇలాగే పొలంలో పంట ఉన్నపుడు పొలం గట్లవెంట నుగ్గులను పెట్టి, పంట మొత్తం మీద రెండు మూడుసార్లు అగ్నిహొత్రం చేయటం వల్ల పంట ఆరోగ్యంగా వుండటంతో పాటు హానికరమైన క్రిమి కీటకాలు కూడా నశిస్తాయని, మిత్ర పురుగులకు ఈ పొగ ఎంతో సహాయకారిగా వుంటుంద"ని అంటారు.

ప్రస్తుతం నాయుడు గారిని దేశంలోని ఎన్నో స్వచ్ఛంద సంస్థలు తమ సంస్థకు ఆహ్వానించి, సేంద్రియ వ్యవసాయంపై ఎన్నో రకాల శిక్షణా తరగతులను ఏర్పాటు చేస్తున్నాయి. హిందూ దినపత్రికలో ఒక ప్రత్యేక వ్యాసరం ఈయన వ్యవసాయంపై ముద్రించబడింది అంటే మునిరత్నం నాయుడు వ్యవసాయం ఏ స్థాయిలో చేస్తున్నాడో పాఠకులకు అర్థమవుతుంది. హిందూ పత్రికలో వ్యవసాయ ప్రత్యేక వ్యాసాలను




రచించే "ప్రభు" గారే ఈయనతో "నాయుడుగారూ మీకు ప్రభుత్వం పి. హెచ్‌డి ఇస్తే బావుండేది" అన్నారట! తంజావూరు వ్యవసాయ కళాశాల నుండి కూడా అధికారులు వచ్చి వీరి వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించినపుడు మాటల మధ్యలో "ఇలా సేంద్రియ వ్యవసాయం చేసుకుంటూ క్రిమి కీటకాలు నియంత్రించలేని స్థితిలో ఎప్పుడైనా రసాయనిక పురుగు మందులు పిచికారి చేయవచ్చునా" అన్న ప్రశ్నకు నాయుడుగారు స్పందిస్తూ "కడివెడు పాలలో ఒక చుక్క మజ్జిగ చాలుకదా అది చెడిపోవటానికి. అలాగే ఒక్కసారి రసాయనిక మందు చల్లితే ఏమీ కాదని కొందరు మిడిమిడి జ్ఞానంతో రైతాంగాన్ని చెడగొడుతూ వుంటారని, ఒక్కసారి రసాయన మందులు వాడినా సేంద్రియ పద్ధతి దెబ్బతింటుందని, మళ్ళీ అది తొలగటానికి ఎంతో సమయం పడుతుందని" అంటారాయన.

అత్యంత ప్రమాదకర పురుగులను నియంత్రించటానికి నేను 'రామబాణం' తయారు చేసుకుని ప్రయోగిస్తానని అంటారు. **ఆవు పంచకం (మూత్రం), అల్లం, నాటు ఆవు పేడ, బెల్లం, ఇంగువ, శనగపిండి, మురిగిన మజ్జిగలను ఉపయోగించి ఈ రామబాణం తయారు చేసుకోవాలని, దీన్ని 40 రోజులపాటు పొలంపై చల్లితే భూమిలో వున్న రసాయనాలు పూర్తిగా తొలగిపోయి, సంపూర్ణంగా సేంద్రియ యోగ్యంగా భూమి తయారు అవుతుందని, కొత్తగా సేంద్రియ వ్యవసాయం చేయాలనుకునేవారు దీన్ని పొలంపై వేసినప్పటినుండి సేంద్రియ పద్ధతులను అవలంభించవచ్చు** అంటారు నాయుడు గారు.

భూమిలో రసాయనాలు పూర్తిగా తొలగిపోయిన తర్వాత పొలంలో వానపాములు (ఎర్త్‌వార్మ్స్) ఉత్పత్తి అవుతాయని, వర్మీ కంపోస్టులో వుండే ఇవి చెత్తా చెదారం, ఆవు పేడలను మాత్రమే తింటాయని, భూమిలోని మట్టిని తింటూ రోజుకు కొన్ని మీటర్ల లోతు వరకు వెళ్ళి బయటకు రావటంతో మట్టి బాగా తిరగతోడబడి మంచి పంటలను ఇస్తుందని అంటారు. **నాటు ఆవు పేడను, జెర్సీ ఆవు పేడను పక్క పక్కగా వేసి ఎరలను వదిలితే అవి ముందుగా నాటు ఆవు పేడను మట్టిగా మారుస్తాయని, జెర్సీ ఆవు పేడను అంతగా మట్టిగా తయారు చేయవని అంటారాయన.** కావలిస్తే రైతులు దీన్ని పరీక్షించుకోవచ్చు అంటారు.

ఈమధ్య నాయుడు గారు తిరుపతి వ్యవసాయ అధికారివద్ద వుండగా అక్కడికి ఒకరైతు తన పొలంలోని మిరప చెట్టుతో వచ్చాడు. దానికి పైముడత తెగులు, కింది ముడత తెగులు, ఎండుకొమ్మ తెగులు






**దేశీ ఆవుకు - జెర్సీ ఆవుకు గల తేడాలు**

సోకివుంది. దాన్ని ఆ అధికారికి చూపించి నివారణకు ఏమేమి మందులు కొట్టమంటారు అని అడుగగా దానికా అధికారి పైముడతకు 'రోగోర్', క్రింది ముడతకు 'జోలాన్', ఎండుకొమ్మ తెగులు నివారణకు మరో మందు కొట్టమని సలహా ఇచ్చారు. ఇన్ని మందులు కొట్టి రైతు ఏమి మిగుల్చుకుంటాడు అని ఆలోచించిన నాయుడు ఆ రైతుతో అయ్యా మీరే మందులేవీ కొట్టనక్కర లేదు. నీవు నీ పొలంలో ఏ ఎరువులు ఎక్కువగా వాడావు అని అడుగగా అతను యూరియా ఎక్కువగా వాడానని సమాధానం చెప్పటంతో ఆ యూరియా తోనే నీ మిరప పంట ఇలాంటి తెగుళ్ళ బారిన పడిందని, సరే జరిగిందేదో జరిగింది ఈ మందులేవీ కొనకుండా నీవు ఇంటికి వెళ్ళి నీవద్ద ఆవు వుంటే సరే లేదంటే ఊళ్ళో ఎవరివద్దనైనా ఆవు వుంటే వారికి దండం పెట్టి 10 కిలోల ఆవు పేడ, ఒక రాత్రంతా నీవు అక్కడే వుండి 10 లీటర్ల ఆవు మూత్రం సేకరించు, రెండింటినీ కలుపు దాన్లోకి 100 గ్రా. పసుపును కలిపి 24 గంటలు మురగనివ్వు. రెండు రోజుల తర్వాత చెట్టు ఆకులు, మొదళ్ళు బాగా తడిసేలా చెట్లపై చిలకరించు, ఈ తెగుళ్ళన్నీ నివారించబడతాయి. దీనివల్ల నీకు ఖర్చయ్యేదేమీ లేదు, కాస్తంత పని మాత్రమే అని సలహా ఇచ్చాడు. నాయుడు చెప్పిన విధంగా చేసి, తన మిరప తోట ఆరోగ్యంగా తయారవటంతో ఎంతో ఆనందంతో ధన్యవాదాలు తెలిపాడట ఆ రైతు.

యూరియా ఎక్కువగా వాడటం వల్ల కాండం చుట్టూ వున్న బెరడు నీరసించిపోయి ఆకులు నల్లబారుతాయి. దానితో ఆకులు కిరణజన్య సంయోగ క్రియను సక్రమంగా చేసుకోలేని స్థితికి చేరటం వల్ల ఇలాంటి నానా రకాల తెగుళ్ళకు గురవుతాయని అంటారు నాయుడు గారు. అదేవిధంగా యూరియా ఎక్కువగా వాడితే ఏప్రిల్, మే నెలల్లో వంగకు, బెండకు 'రెడ్‌మెట్' తెగులు సోకుతుంది. అంటే ఆ ఆకులపైన ఎర్రపేను సోకుతుంది. అప్పుడు ఆకులు పసుపు వర్ణంలోకి మారిపోయి, వాటిని పట్టుకుంటే చేతులకంతా దురదలాగా అనిపిస్తుంది. దానివల్ల క్రమేణా చెట్టు కూడా చనిపోతుంది. దీని నివారణకు 'మిర్చి, వెల్లుల్లి పేస్ట్' వాడితే నివారించుకోవచ్చు. దీని తయారీకై ఒక కిలో పచ్చి మిరప కాయలు, ఒక కిలో వెల్లుల్లి (తెల్ల గడ్డలు), రెండు లీటర్ల కిరోసిన్ తీసుకోవాలి. పచ్చి మిర్చి, వెల్లుల్లి గడ్డలను వేరువేరుగా రుబ్బుకుని, తగినంత నీటిలో ఉడకబెట్టుకుని, దానికి కిరోసిన్‌ను కలపాలి. తయారైన ఈ ద్రావకాన్ని పంటపై పిచికారి చేస్తే ఈ రెడ్‌మేట్ పూర్తిగా నివారించ బడుతుంది అంటారు నాయుడు గారు. ఈ రెడ్‌మేట్ నివారణకు ఎన్ని రసాయన మందులు కొట్టినా పూర్తిగా నాశనమవదని, ఈ వెల్లుల్లి, పచ్చిమిర్చి పేస్టుతో సంపూర్ణంగా నాశనమవుతుందని అంటారాయన.

రైతు అనేవాడు ప్రతి పదిహేను, 20 రోజుల వ్యవధిలో తమ పంటలపై జీవామృతం చల్లుకో గలిగితే ఆయా పంటలు ఆరోగ్యంగా వుండి ఏపుగా పెరగటంతో పాటు మంచి దిగుబడిని కూడా సాధిస్తాయని అంటారాయన. అలాగే వేరుశనగకు పచ్చ పురుగు వల్ల విపరీతమైన

నష్టం వాటిల్లుతుంది. దీని నివారణకు జీవామృతం వేరుశనగ పైరుపై కల్లాపిలా చల్లితే, ఆ శనగపచ్చ పురుగులు ఇక ఆకులను తినలేక, తమకు ఆహారం లేక క్రమేణా నశించి పోతాయంటారాయన. అంతే గాకుండా 20 కిలోల ఆవుపేడ, 5 లీటర్ల ఆవు మూత్రం, 10 కిలోల వరిపొట్టు, 2 కిలోల బెల్లం అన్నింటిని కలిపి చిన్న చిన్న వుండలుగా (మాత్రల్లా) తయారవుతుంది. వీటిని సాయంత్రం 4 గంటల తర్వాత పొలంలో చల్లితే ఏ పంటలను ఆశించే పురుగులైనా తియ్యగా కనపడటంతో వాటిని తిని క్రమేణా క్షీణించి చనిపోతాయి అంటారు. శనగపచ్చ పురుగు నివారణకు వాటినే వినియోగించి నశింప జేశాను అన్నారాయన.

శనగపచ్చ పురుగు ఆశించిన పొంలలో ఆ పురుగులను కొన్నింటిని సేకరించి, మెత్తగా నూరి, కొద్దిగా నీటిలో కలిపి జ్యూస్‌లాగా తయారు చేయాలి. తర్వాత దాన్ని వడగట్టి అందులో ఒక లీటర్ కిరోసిన్ కలిపి ఆ ద్రావణాన్ని 5 మి.లీ. ఒక లీటరు నీటితో కలిపి పిచికారి చేస్తే శనగపచ్చ పురుగు పూర్తిగా నివారించబడుతుంది అంటారాయన. అంటే శనగపచ్చ పురుగుకు శనగపచ్చ పురుగే నివారణ మందు.

ఆవుపేడ పొలాలకే కాదు మనుషులకు కూడా ఎన్నో రకాల రుగ్మతలనుండి నివారణ కలిగిస్తుంది అంటారాయన. ఉదాహరణకు వెల్లుల్లి గడ్డపై ఆవుపేడను పెట్టి ముద్దలాగా తయారు చేసి పొయ్యిలో వేసి కొంచెం కాలిన తర్వాత తీసి పేడను తీసివేసి, వెల్లుల్లి పాయలను ఒలుచుకుని తింటే ఎలాంటి విరేచనాలైనా నయమౌతాయి అంటారు నాయుడుగారు. తాను ఇప్పటికీ కొద్దిగా జ్వరంగా వున్నా కషాయం తాగి నయం చేసుకుంటాను అంటారు. కొద్దిగా శొంఠి, మిరియాలు, ధనియాలు, బెల్లం లను మెత్తగా నూరి, నీటిలో వేసి బాగా మరిగించి ఆ కషాయాన్ని రెండుపూటల తీసుకుంటే జలుబు, జ్వరం వంటివి తగ్గిపోతాయి అంటారు. ప్రతి ఇంట్లో అగ్నిహోత్రం కనీసం నెలకోసారి చేసుకుంటే ఇంట్లోని వ్యక్తులు ఆరోగ్యంగా వుంటారని అంటారాయన.

ఇక పంటల విషయానికి వస్తే 'జీవామృతం' సర్వరోగ నివారిణి అని, జీవామృతంలో 108 రకాల న్యూట్రిన్స్ వున్నాయని, ఆవు మూత్రంలో అంతటి అద్భుతమైన శక్తి వుందంటారాయన. కాస్త ఇబ్బందిగా వున్నా ఎవరైనా ఆవు మూత్రాన్ని కొద్దిగా తీసుకుని తాగితే కొద్ది సేపటి తర్వాత గొంతులో తియ్యదనం వస్తుంది కావలిస్తే పరీక్షించుకోమంటారాయన.

నాయుడు గారు ప్రస్తుతం పూర్తిగా సేంద్రియ వ్యవసాయం ద్వారా ఎకరాకు 35 బస్తాల వరి, 45 నుంచి 50 టన్నుల వరకు చెరుకు వస్తుందని, తాను 4 అడుగులకో వరుస చెరుకు నాటుతానని మధ్యలో కూరగాయలను పండిస్తానని, చెరకు పెరిగే టప్పటికి ఈ కూరగాయల పంటలన్నీ పూర్తి అయిపోతాయని అంటారాయన. బెండను వేసి పంట పెద్దగా అయ్యేటప్పటికి బెండను కోసుకున్న తర్వాత బెండ చెట్ల తీసివేయకుండా చెరకు పూర్తయిన తర్వాత చెరుకుతో పాటు బెండ కాడలను కూడా రసం తీసేటప్పుడు అందులో కలిపి రసం తీస్తే బెల్లం కొద్దిగా రోజ్ కలర్‌లో వస్తుందని, ఆ రంగు అద్భుతంగా వుండటంతో పాటు తినేవారికి కూడా ఆరోగ్యంగా వుండటమే కాక 6 నెలల వరకు చెక్కు చెదరకుండా నిలువ వుంటుంది, మంచి ధర కూడా పలుకుతుంది అంటారు. ప్రస్తుతం బెల్లం తయారీదారులు మంచి రంగు కోసం, ఎన్నెన్నో రసాయనాలు వాడుతున్నారని, ఇవేవీ వాడకుండా బెండను ప్రయోగిస్తే ఎలాంటి రసాయనాలు వాడవలసిన అవసరం లేదని, మంచి రంగుతో పాటు నిలువ సామర్థ్యం కూడా పెరుగుతుందని అంటారు నాయుడుగారు.




ప్రభుత్వం, వ్యవసాయ అధికారులు రైతులకు ఎన్నెన్నో చేస్తున్నామంటున్నారు, రసాయనిక ఎరువులపై సబ్సిడీలు ఇస్తున్నారు. కానీ సేంద్రియ వ్యవసాయం చేసే రైతులకు ఎలాంటి సదుపాయాలు అందించటం లేదు. సేంద్రియ వ్యవసాయం చేసే రైతులకు ప్రభుత్వం ఒక్క నాటు ఆవును ఇప్పిస్తే అదే పెద్ద సబ్సిడీ అని, దీనికి ఏ ప్రభుత్వం పూనుకుంటుందోనని తన ఆశాభావాన్ని వ్యక్తం చేశారు నాయుడుగారు. ప్రభుత్వం అలా చేయటం వల్ల ప్రతి రైతు ఇంట పాల ఉత్పత్తి అవుతుంది. పొలానికి ఎరువు వస్తుంది, జీవామృతం, సేంద్రియ క్రిమి సంహారకాలు తయారు చేసుకోవటానికి వీలుగా వుంటుంది. అంతేకాక ముఖ్యంగా సేంద్రియ వ్యవసాయం చేసే రైతుల దిగుబడులను మార్కెట్‌కు తరలించినపుడు కూడా వారిపై ఎలాంటి సుంకాలు వసూలు చేయకుండా ప్రోత్సహిస్తే రైతులు తప్పకుండా సేంద్రియ వ్యవసాయం వైపుకు మరలుతారన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. తాను ప్రస్తుతం తిరుపతిలో నిర్వహించే ఆర్గానిక్ బజార్లో తన కూరగాయలు, ఇతర ఆహార పదార్థాలను విక్రయిస్తున్నానని, ఇలాంటివే ప్రతిచోట విరివిగా రావాలని కోరుకుంటున్నానని అన్నారు.

'పల్లెసృజన' ఆహ్వానాన్ని మన్నించి మునిరత్నం నాయుడు గారు తాను చేస్తున్న సేంద్రియ వ్యవసాయాన్ని గురించి 'పల్లెసృజన' కార్యాలయానికి వచ్చి చీఫ్ ఎడిటర్ గణేశం, ఎడిటర్ శశిమోహన్, సబ్ ఎడిటర్ వీరరాఘవ రెడ్డి గార్ల సమక్షంలో తన అనుభవాలను, అమూల్యమైన అభిప్రాయాలు, సాధక బాధకాలను సవివరంగా తెలియజేశారు. వారి వ్యవసాయ పద్ధతులను రైతాంగం వినియోగించుకుని రసాయనాల నుండి భూమిని, వాతావరణాన్ని కాపాడటంతో పాటు రైతులు స్వయం సమృద్ధి సాధించాలని 'పల్లెసృజన' ఆశిస్తోంది.

ఎవరైనా రైతులు ఇంకా ఈ సేంద్రియ వ్యవసాయన్ని గురించి పూర్తిగా తెలుసుకోవాలంటే మునిరత్నం నాయుడు గారు స్వయంగా వచ్చి మీ పొలం వద్దనే వుండి అన్ని రకాల కషాయాలను, ఎరువులను, క్రిమి సంహారకాలను మీతోనే తయారు చేయించి సేంద్రియం వైపుకు మళ్ళేలా సలహాలతో సహకరిస్తారని వారికి కేవలం రవాణా ఖర్చులు ఇస్తే చాలునని మునిరత్నం నాయుడు గారు తెలియజేస్తున్నారు. రైతులు వీరి అమూల్యమైన సలహాలను తప్పకుండా తీసుకుని సేంద్రియ వ్యవసాయం చేసి వాతావరణ కాలుష్యాన్ని నివారించేందుకు తమవంతు ప్రోత్సాహం అందిస్తారని 'పల్లెసృజన' మనసారా కోరుకుంటోంది.

**మునిరత్నం నాయుడు ఫోన్ నెంబరు : 63018 15773**

## మగ్గంపై నేసిన బట్టను మడత పెట్టేందుకు
# నమూనా యంత్రం తయారు చేసిన స్కూలు విద్యార్థి హేమంత్



- పల్లె వీరరాఘవ రెడ్డి

ఇన్నోవేటర్లు ఒక్కొక్కరు ఒక్కో విధంగా స్ఫూర్తిని పొంది తమకు, తమకు అవసరమైన వారికి కావలసిన ఇన్నోవేషన్ తయారు చేయటానికి ఎంతో సృజనాత్మకంగా ఆలోచించి విజయం పొందిన వారి గాథలు గత 18 సంవత్సరాలుగా 'పల్లెసృజన' పాఠకులకు విదితమే. ఈ కోవలోకే మరో 10వ తరగతి చదువుతున్న విద్యార్థి 'హేమంత్' కథ పాఠకుల కోసం....... హేమంత్ తండ్రి గత కరోనా సమయంలో కరోనా బారిన పడి మరణించాడు. చిన్న వయసులోనే తండ్రి మరణించడంతో, హేమంత్‌తో పాటు అతని అక్క, చెల్లిని పోషిస్తూ, 15 మర మగ్గాలను నిర్వహించే బాధ్యత కూడా అతని తల్లి ........ పైన పడింది. హేమంత్ బాబాయి 'సుధాకర్' వీరి కుటుంబానికి చేదోడు వాదోడుగా ఉంటూ తనవంతు సహకారాన్ని అందిస్తున్నాడు.

మగ్గాలపై గుడ్డను నేసిన తర్వాత ఆ గుడ్డను ఒక్కో మీటరు పొడవులో మడిచి, ఒక థానుగా తయారు చేసి మార్కెట్‌కు తరలించాల్సి ఉంటుంది. ఈ థానులో 22 మీటర్ల గుడ్డ ఉంటుంది. ఇలా ఒక్క వారానికి 20 నుండి 25 థాన్లను మడత పెట్టే పని ఒకరోజు హేమంత్ చేయాల్సి వచ్చింది. అప్పుడు తెలిసింది అలా చేయటం వల్ల చేతులు ఎంత నొప్పికి గురవుతున్నాయో. అంటే ఈ పని తన తల్లి ఎంత కష్టాన్ని ఓర్చుకుని పని చేస్తుందో కదా! అనుకున్నాడు. అప్పుడు కేవలం 8వ తరగతి మాత్రమే చదువుకున్న హేమంత్‌కు ఈ సమస్య ఎలాగైనా నివారించి తల్లికి శ్రమ తగ్గించాలి అనుకున్నాడు.

ఈ విషయాన్ని తను చదువుతున్న జిల్లా పరిషత్ పాఠశాలలో 'అటల్' అనే సృజనాత్మకను వెలుగులో తెచ్చే కార్యక్రమాల బాధ్యత చూస్తున్న తన ఉపాధ్యాయుడు 'శంకర్ గౌడ్' గారికి తెలియజేసి, వారి ఆధ్వర్యంలో, పర్యవేక్షణలో ఒక సంవత్సరం పాటు కష్టపడి మొత్తానికి తాను తయారు చేయాలి అనుకున్న 'నమూనా యంత్రం' తయారు చేయటం జరిగింది. యంత్రం పని తీరు కూడా ఆశాజనకంగా కనిపిస్తోంది. ప్రస్తుతం హేమంత్ 10వ తరగతి చదువుతున్నాడు కాబట్టి పరీక్షల దృష్ట్యా ఆ పనిని ఒకటి రెండు మాసాలు వాయిదా వెయ్యటం జరిగింది. పదవ తరగతి పరీక్షలు ముగిసిన వెంటనే ఈ పనిని తప్పక పూర్తి చేయాలని అనుకుంటున్నాడు.

ఈ ఇన్నోవేషన్ గురించి తెలుసుకోవటానికి వెళ్ళిన పల్లెసృజన బృందానికి ఒక విచిత్రమైన స్థితి ఏర్పడింది. సిరిసిల్లలో చేనేత మీద ఆధార పడ్డ కుటుంబాలు దాదాపు 30 వేలు ఉన్నాయి. ఆ కుటుంబాలు అన్నిటికీ ఈ సమస్య ఉంది. ఈ సమస్యను తీర్చేలా సృజనాత్మకంగా వారి సామాజిక వర్గంలోని ఒక పిల్లవాడు ఒక నమూనా యంత్రాన్ని తయారు చేశాడు. ఈ 30 వేల మంది ప్రతి ఒక్కరూ కేవలం ఒక్క వంద రూపాయలు విరాళంగా ఇస్తే అది రూ. 30 లక్షలు అవుతుంది. కనీసం 50 రూపాయలు వసుకున్నా 15 లక్షలు అవుతుంది. అదీ చేత కాకపోతే కేవలం 10 రూపాయలు వేసుకున్నా 3 లక్షలు అవుతుంది. ఆ డబ్బుతో



పూర్తి యంత్రం తయారు అవుతుంది. ఈ విషయం అక్కడున్న అందరికీ తెలుసు. కానీ వారందరి నోటినుండి ఒక విచిత్రమైన మాట వెలువడుతుంది. ఈ మాట ఇక్కడే కాదు చాలా చోట్ల వెలువడుతుంది. అదేమంటే "ప్రభుత్వము లేదా స్వచ్ఛంద సంస్థలు సహకారం అందిస్తే మాకు కావలసిన యంత్రం తయారై మాకెంతో సహాయకారిగా ఉంటుంది" అని. ఒక్కరంటే, ఒక్కరి నోట కూడా ఈ పిల్లవాడి కుటుంబం ఆర్థిక పరిస్థితి బాగా లేదు కాబట్టి మనమంతా పూనుకుని ఇతనికి కావలసిన ఆర్థిక సహకారం అందించి దీన్ని ఎలాగైనా పూర్తి చేయిద్దాం. ఆ తరువాత ప్రభుత్వం లేదా ఏదైనా స్వచ్ఛంద సంస్థ పూనుకుని మనకందరికీ కావలసిన యంత్రాలు తయారు చేసి ఇచ్చేలా హేమంత్‌కు సహకారం అందించేలా కృషి చేద్దాం. అని అనుకోవటం లేదు.



ఇక్కడ అందరూ ఒక ప్రధాన విషయం గమనించాలి. "సమస్య వారికి ఉంది, పరిష్కారం వారి సామాజిక వర్గంలోనే కనుగొనబడింది, చిన్నపాటి సహకారం అందిస్తే అది తమకే ఎంతగానో ఉపయోగ పడుతుంది, తర్వాత లాభ పడేది, శ్రమ తగ్గేది వారికే". కానీ ఎవ్వరూ దీన్ని ఆచరిద్దాం అనుకోరు. విచిత్రమైన పరిస్థితి కదూ!



హేమంత్ అనే ఈ అబ్బాయి సృజనాత్మకతకు వారి చేనేత కుటుంబాల వారందరూ తోడ్పాటు అందించి, తమ సమస్య పరిష్కారం కొరకు తామే ముందుకు రావాలని కోరుకుంటోంది 'పల్లెసృజన'. ఆ తర్వాత ఆ యంత్రాన్ని ఇంకా ఎంత వరకు ఆధునీకరించ వచ్చు, వాటిని అధిక మొత్తంలో తయారు చేసేందుకు తగిన ఆర్థిక వనరులు ఎలా సమకూరాలి అనే అంశాలకు చెందిన ఆర్థిక, సాంకేతిక సలహాలు ఇవ్వటానికి స్వచ్ఛంద సంస్థలు, ప్రభుత్వాలు ముందుకు వస్తాయి. అప్పుడు కేవలం సిరిసిల్లలోని చేనేత వర్గాల వారే కాదు, యావత్ దేశంలోని చేనేత కార్మికులందరికీ ఎంతో కొంత ఉపశమనం కలుగుతుంది. ఈ యంత్రం మొదట తయారు కావటానికి కొద్దిగా ఖర్చు ఎక్కువ కావచ్చేమో కానీ, యంత్రం విజయవంతంగా తయారైన తర్వాత అధిక మొత్తంలో తయారయ్యే యంత్రాలు సామాన్య చేనేత కార్మికులు కొనగలిగే స్థాయిలోనే ఉంటుందీ యంత్రం. ●


## పల్లెసృజన కార్యాలయంలో ఇన్నోవేషన్ల విస్తృత కేంద్రం

**దేశవ్యాప్తంగా పునాదిస్థాయి ఇన్నోవేటర్లు (గ్రామీణ శాస్త్రవేత్తలు) తయారు చేసిన ఇన్నోవేషన్ల ప్రదర్శన 'పల్లెసృజన' కార్యాలయంలో ఏర్పాటు చేయడమైనది. ఈ ప్రదర్శనను పాఠశాల, ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు, రైతులు సందర్శిస్తున్నారు. రైతులు ఈప్రదర్శనను చూస్తే వారికి అవసరమైన పనిముట్లను గుర్తించి వాటిని లాభకరంగా వినియోగించుకునే అవకాశం లభించటంతో పాటు, దేశీయ జ్ఞానానికి చేయూతను అందించిన వారవుతారు. మీ సమస్యలను పల్లెసృజనతో చర్చించవచ్చు.**


సోలార్ సెల్ ఛార్జర్


వివిధ రకాల శుభ్రపరిచే సేంద్రియ ద్రావణాలు


శ్రీతైలం

హైదరాబాద్ వచ్చినపుడు
'పల్లెసృజన' కార్యాలయాన్ని తప్పక దర్శించండి.
ముందుగా మా కార్యాలయానికి సందేశాన్నిస్తే
మీ సందర్శనను అర్థవంతంగా చేస్తాం.
'పల్లెసృజన' కార్యాలయం చిరునామా :
77, రోడ్ నెం. 3, వాయుపురి,
సైనిక్‌పురి పోస్టు, సికింద్రాబాద్ - 500 094.
ఫోన్ : 040-27111959, సెల్ : 96528 01700.
ఇ-మెయిల్ : boddu.subhash4@gmail.com
గూగుల్ మ్యాప్‌లో 'పల్లెసృజన'
అని వ్రాస్తే మార్గం మీకు చూపిస్తుంది



# జాతీయ అవార్డు పొందిన గ్రాస్‌రూట్స్ ఇన్నోవేషన్లు

- 'ఎన్.ఐ.ఎఫ్. వారి
రెడీ టు సేల్' ప్రచురణ సౌజన్యంతో...
స్వేచ్ఛానువాదం : జమ్మలమడక శశిమోహన్

## అభివృద్ధి చేయబడ్డ 'కంది' రకం "కుద్రత్ - 3"

**ఆవిర్భావం:**



ఉత్తర ప్రదేశ్‌కు చెందిన రైతు 'ప్రకాష్ సింగ్ రఘువంశీ' ఎక్కువ ప్రాచుర్యంలో ఉన్న 'ఆశా' కంది రకం నుండి ఎంపిక చేసిన పద్ధతిలో అనేక ప్రయోగాలు చేసి, ఈ కుద్రత్–3 అనే కంది రకం విత్తనాన్ని రూపొందించాడు. ఎక్కువ కాయలు కాసే ఈ రకం కంది ఆ ప్రాంత రైతుల మన్ననలు కూడా అందుకుంది. ప్రస్తుత కాల పరిస్థితుల్లో ఎక్కువ దిగుబడి సాధించే విత్తనాల అవసరం రైతులకు ఎంతో ఉంది.

**ఈ రకం కంది ప్రత్యేక లక్షణాలు:**

- మధ్యస్థ రకంగా ఉండే గింజలు.
- ఆరోగ్యంగా బలంగా ఉండే మొక్క.
- వంద గింజల బరువు సుమారు 18 గ్రా.
- హెక్టారుకు 3000–3500 కిలోల దిగుబడి.

**అనువైన వాతావరణం:**

- ఉష్ణ మండలాల్లో, ఉప ఉష్ణ మండలాల్లో వేయటానికి అనువైనది.
- మొక్క ఎదిగేవరకు తడితో కూడిన వేడి వాతావరణం ఉష్ణ వాతావరణం ఉండాలి.



- కాయలు వచ్చే సమయానికి ఎండ బాగా ఉండాలి.

**ఇతర లక్షణాలు:**

- విత్తనాలను 2 సంవత్సరాల వరకు నిలువ చేసుకోవచ్చు.
- కాలానుగుణంగా పండే పంట.

## వ్యవసాయ వ్యర్థాలను ఎరువుగా మార్చే యంత్రం

**సమస్య - పరిష్కారం:**

సేంద్రియ వ్యవసాయ విధానంలో 'కంపోస్టు' ఎరువుకున్న ప్రాధాన్యత మరి దేనికీ లేదు. వ్యవసాయ వ్యర్థాలు, ఇళ్ళలోని చెత్తతో కంపోస్టు చేసుకోవచ్చు అని అందరికీ తెలుసు. కాకపోతే దానికి సాధారణంగా 3–4 నెలల సమయం పడుతుంది. ఈ కాల పరిమితిని తగ్గించే యంత్రాలు విదేశాల్లో మాత్రమే లభించేవి. కానీ 'ఉర్మెల్ సింగ్ ధోన్సీ' అనే రాజస్థాన్‌కు చెందిన ఇన్నోవేటర్ ఈ ప్రక్రియని కేవలం 25 నుండి 40 రోజుల లోపలే చేసే పరికరాన్ని కనుగొన్నాడు. అతను చెప్పినదాని ప్రకారం ఈ యంత్రం ద్వారా కంపోస్టు తయారు చేయటానికి టన్నుకు కేవలం 2 రూపాయలు ఖర్చవుతుంది.

**పరికరం:**

చెత్తను తిరగవేయటం యంత్రం సహాయంతో జరుగుతుంది. ఈ యంత్రాన్ని ట్రాక్టర్‌కు అనుసంధానం చేసుకోచవచ్చు. యంత్రంలో భాగంగా ఒక రోటర్ షాఫ్ట్‌కు కొన్ని బ్లేడ్లు అమర్చబడి వుండి ఆ బ్లేడ్లు



తిరుగుతూ చెత్తను తునకలు చేస్తూ, తడి కూడా అందజేస్తాయి. ఎండాకాలంలో 5 రోజులకోసారి, చలి కాలంలో 7 రోజులకోసారి చొప్పున 5-6 సార్లు చెత్త కుప్పపైకి ఈ యంత్రాన్ని తోలుకుంటూ వెళ్ళితే చాలు అదే చెత్తను కలిపి నీరు అందించటం వల్ల ఆ చెత్త కంపోస్టుగా తయారవుతుంది.

**సాంకేతిక వివరాలు:**

- 400 టన్నుల చెత్తను ఒక గంటలో కలియ గలుపుతుంది.
- గంటకు మూడున్నర నుంచి 4 లీటర్ల డీజిల్ ఖర్చవుతుంది.
- 50 హెచ్‌పి ట్రాక్టర్‌కు దీన్ని అనుసంధానం చెయ్యవచ్చు.
- రోటర్ 16 అంగుళాల వ్యాసం, 9 అడుగుల పొడవు కలిగి వుండి, 9 బ్లేడ్లు అమర్చబడి వుంటాయి.
- క్రోమ్ స్టీల్‌తో తయారు చేయబడిన ప్రత్యేకమైన గేర్‌బాక్స్ - రోటర్‌ను క్రిందకు, పైకి కదపటానికి అనువుగా హైడ్రాలిక్ సదుపాయం కలదు.
- 2000 లీటర్ల సామర్థ్యమున్న నీటి ట్యాంకు అమర్చబడి వుంటుంది.





**ముఖ్యాంశాలు:**

- ఈ యంత్రం సహాయంతో 120 నుండి 150 రోజుల్లో తయారయ్యే కంపోస్టు 25-40 రోజుల్లోనే తయారు చేయవచ్చు.
- పేడ కంపోస్టుకన్నా ఈ కంపోస్టులో పోషక విలువలు ఎక్కువ.
- ఈ పనంతా ఒకేవ్యక్తి చేసుకోవచ్చు.
- నిరుద్యోగులకు, ఎక్కువ కంపోస్టు అవసరమైన వారికి ఇది ఎంతో అనువైన యంత్రం.
- నలుగురు నిరుద్యోగులు ఈ యంత్రాలను పట్టణాల్లో ఏర్పాటు చేసుకుంటే వారికి ఉపాధి, రైతులకు తక్కువ ధరలో సేంద్రియ ఎరువు అందించటంతో పాటు, పట్టణాలను చెత్త దుర్గంధం నుండి కాపాడి ఆరోగ్యకరమైన వాతావరణం అందించవచ్చు.

**పురస్కారాలు:**

- ఇన్నోవేటర్ 'గుర్మిల్‌సింగ్ ధోన్సీ' కి ఎన్ఐఎఫ్ వారి 'ఉత్తమ సాంప్రదాయ జ్ఞానం' బహుమతిని 2012లో రాష్ట్రపతి అందజేశారు.

**వివరాలకు సంప్రదించండి :**

**ఇన్నోవేటర్ : ఆర్.జె. ధోన్సీ, ఫోన్ : 94146 31570**

**పల్లెసృజన, సుభాష్, ఫోన్ : 96528 01700**

## నేషనల్ ఇన్నోవేషన్ ఫౌండేషన్ (NIF)లో మీకు అవసరమైన ఇన్నోవేషన్‌ల అన్వేషణ

నేషనల్ ఇన్నోవేషన్ ఫౌండేషన్ ఎన్నో యేళ్ళుగా సేకరించిన గ్రామీణ ఇన్నోవేషన్లు, సాంప్రదాయ జ్ఞానం ప్రజలందరికీ అందుబాటులో వుండటానికై వెబ్‌సైట్ లో నిక్షిప్తం చేసింది. ఈ జ్ఞానమంతా www.nifindia.org వెబ్‌సైట్ లో చూడవచ్చు. అలాగే మీకు ఏ సమస్యకైనా పరిష్కారం ఈ జ్ఞానం కోశంలో వుందో లేదో తెలుసుకోవాలనుకుంటే **NIF టోల్‌ఫ్రీ నెంబర్: 1800 233 5555** కు కూడా ఫోన్ చేసి తెలుసుకోవచ్చు. కానీ ఫోన్‌లో మాట్లాడాలనుకునేవారు ఇంగ్లీషు లేదా హిందీలో మాత్రమే సంప్రదించవలసి వుంటుంది. అలా సంప్రదించలేని వారు 'పల్లెసృజన'ను సంప్రదించినా మీకు కావలసిన వివరాలు లభిస్తాయి. కావున మీ సమస్యలను గ్రామీణ సృజనలతో పరిష్కరించుకోవచ్చు.

**- ఎడిటర్**

# నేషనల్ ఇన్నోవేషన్ ఫౌండేషన్ (ఎన్.ఐ.ఎఫ్.) - ఇండియా

National Innovation Foundation-India

స్వయంప్రతిపత్తి గల సంస్థ, శాస్త్ర సాంకేతిక శాఖ, భారత ప్రభుత్వము.

## జాతీయ 14 వ ద్వైవార్షిక పోటీలు

పునాది స్థాయిలో సహాయం అందని సాంకేతిక ఆవిష్కరణలు (ఇన్నోవేషన్లు) మరియు సంప్రదాయ జ్ఞానముల గుర్తింపు



ఆకాశాన్ని అందుకోవాలన్న ఆశ....

**నేషనల్ ఇన్నోవేషన్ ఫౌండేషన్** (ఎన్.ఐ.ఎఫ్.) తన 14వ జాతీయ ద్వైవార్షిక పోటీలకు గాను ఎవరి సహాయమూ లేకుండా రూపొందించిన పునాది స్థాయికి చెందిన సాంకేతిక ఇన్నోవేషన్లు మరియు సాంప్రదాయ జ్ఞానం గురించిన దరఖాస్తులను కోరుతున్నది. ఈ ఇన్నోవేషన్లను రైతులు, కళాకారులు, చేతివృతుల వారు, జాలర్లు, మహిళలు వ్యక్తిగతంగా కాని, సామూహికంగా కాని పంపవచ్చు. మహిళలు, మురికి వాడల్లో నివసించే వారు, వర్క్‌షాప్ మెకానిక్‌లు, విద్యార్థులు, స్థానిక సమాజాలకి ప్రాధాన్యత ఇవ్వబడును. ఈ సృజనలు వ్యవసాయం (పనిముట్లు, యంత్రములు, కొత్త పద్ధతులు, కొత్త వంగడాలు మొదలైనవి), గృహోపకరణాలు, రవాణా, శక్తి (ఎనర్జీ), ఉత్పత్తి/ పరిరక్షణ, పని భారాన్ని తగ్గించటము, మూలికా వైద్యము (మానవులు మరియు జంతువులు) మొదలైన వాటికి సంబంధించినవై మరియు తక్కువ ఖర్చుతో కూడుకుని, ఎక్కువ కాలం మనగలిగి, పర్యావరణానికి హానికరం కానివై ఉండాలి. ఈ ఆలోచనలు లేదా నమూనాలు బయటివారి సహాయము/ పర్యవేక్షణ లేకుండా తాము స్వంతంగా తయారు చేసినవై, ఇతరుల నుండి ఎటువంటి సాంకేతిక సలహాలు తీసుకోకుండా రూపొందించినవై ఉండాలి. మహిళల కొరకు మహిళలచే, వికలాంగుల కొరకు వికలాంగులచే రూపొందించబడిన ఇన్నోవేషన్లు, ఉత్తమమైన సాంకేతిక జ్ఞానానికి ప్రత్యేకమైన బహుమతులు ఇవ్వబడుతాయి.

ఉత్తమమైన వాటిగా గుర్తించ బడిన వాటిలో జాతీయ మొదటి **బహుమతిగా రూ. 5,00,000, జాతీయ రెండవ బహుమతిగా రూ. 3,00,000, జాతీయ మూడవ బహుమతిగా రూ. 1,00,000లను వివిధ వర్గాలలో ఇవ్వబడును. జీవిత కాలపు సాఫల్యత పురస్కారం క్రింద రూ. 7,50,000లు గొప్ప ఇన్నోవేటర్‌కు లేదా ఇన్నోవేషన్లనే జీవితంగా ఏర్పరచుకొన్న వారికి ఇవ్వబడును.** అంతే కాదు ప్రోత్సాహక **బహుమతి** క్రింది **రూ. 10,000లను** వివిధ **వర్గాలలో ఎన్నుకోబడిన ఇన్నోవేషన్లు, సమాజ శ్రేయస్సుకు, పర్యావరణానికి తోడ్పడ్డ వాటికి ఇవ్వబడును.**

ఇవే కాక పునాది స్థాయిలో సాంకేతిక విజ్ఞానాన్ని వెతికి వెలికి తీయటానికి దోహదపడిన వ్యక్తులు లేదా సంస్థలకు కూడా గుర్తింపు ఉంటుంది. అదేవిధంగా సాంకేతిక జ్ఞానం కలవారు, పునాది స్థాయిలో ఇన్నోవేషన్లను వెలికి తీయటానికి కృషి చేసిన ఎలక్ట్రానిక్/ ప్రింట్ మీడియా జర్నలిస్టులకి కూడా గుర్తింపు ఉంటుంది. ఈ దరఖాస్తులను **31 మార్చి, 2025** లోగా మాకు చేరేలా పంపండి.

### దరఖాస్తు దారులకు గమనిక

**వ్యక్తిగతంగా కానీ, సమూహంగా కానీ ఎన్ని ఐడియాలనైనా వ్రాసి పంపవచ్చు.**
**మీ ఐడియా/ ఇన్నోవేషన్/ సాంప్రదాయ జ్ఞానానికి సంబంధించిన సాంకేతిక వివరాలు, ఫొటోలు, వీడియోలు ఏవి వున్నా పంపాలి.**
**దరఖాస్తుదారుడు తన విద్యార్హతలు, మీ వృత్తి వివరాలను తెలియజేయాలి.**
**మీ గుర్తింపు కార్డు (ఆధార్/ ఓటర్ కార్డు/ ప్రభుత్వం నుండి పొందిన ఏదైనా) కాపీని తప్పనిసరిగా జత చేయాలి.**
**మీ పూర్తి పోస్టల్ చిరునామా తప్పనిసరిగా పంపాలి.**

## దరఖాస్తు చేయుటకు చివరి తేది 31 మార్చి, 2025

**మీ ఆవిష్కరణలను పంపవలసిన చిరునామా :**

**National Innovation Foundation,**
**C/o Gram Bharati, Amrapur, Gandhi Nagar-Mahudi Road, Gandhi Nagar, Gujarat-382 721.**
**Phone: (02764) 350001/ 02/ 03/ 04/ 05/ 06 Email: campaign@nifindia.org, Website: www.nif.org.in**

**సూచన :** వృత్తిపరమైన అనుభవం కలవారు లేదా వృత్తి కళాశాలలో చదువుకొనే విద్యార్థులు ఎన్.ఐ.ఎఫ్. నుండి ఏవిధమైన ఆర్థిక సహాయానికి కాని, పురస్కారాలకు కానీ అర్హులు కారని గమనించవలెను. అయినప్పటికీ అటువంటి వారు గ్రామస్థాయి ఇన్నోవేషన్లకి మెరుగు దిద్దినట్లయితే ఎన్.ఐ.ఎఫ్. వారిని గుర్తిస్తుంది. అర్హత వివరాలు, ఇతర మార్గదర్శకాలకై https://nif.org.in/announcement/biennial_competition సంప్రదించండి. లేదా **'పల్లెసృజన'** కార్యాలయాన్ని **(ఫోన్ : 040-40253096)** సంప్రదించండి.



# 'పునాది స్థాయి ఇన్నోవేషన్ల'తో గ్రామీణ యువతకు స్వయం ఉపాధి

- వీరరాఘవ రెడ్డి

గ్రామల్లో యువతీ యువకులు వారి కుటుంబ ఆర్థిక పరిస్థితులు, ఇతర కారణాల రీత్యా ఉన్నత చదువులు చదవలేక పోతున్నారు. ప్రభుత్వ లెక్కల ప్రకారమే మన దేశంలో ప్రాథమిక స్థాయి నుండి ఉన్నత స్థాయి చదువులకు వెళ్తున్న యువత కేవలం 23 శాతం. అంటే 77 శాతం యువత ఉన్నత చదువులు చదవలేక పోతున్నారు. ఎంతోమంది ఉపాధి కోసం ఎదురు చూపులు చూస్తున్న సంగతి అందరికీ విదితమే. తమ చదువుకు తగిన ఉపాధి లభించటం లేదని కొందరు, ఏదైనా ఉద్యోగం సాధిద్దామంటే తగినంత చదువు చదవలేక పోయామే అని కొందరు, ఏదైనా వ్యాపారం చేసుకుందామంటే బ్యాంకులు ఎలాంటి తనఖా లేకుండా తమకు రుణం ఇవ్వటం లేదని కొందరు..... ఇలా ఎన్నో రకాలుగా ఆలోచిస్తూ, ఏమి చెయ్యాలో తెలీక నిస్సహాయంగా గ్రామ యువత కాలం గడుపుతున్నారు.

ఇలాంటి యువత కొరకు తమ గ్రామంలోనే వుండి, తాము తల్లిదండ్రులపైన ఆధార పడకుండా తమ ఖర్చులకు అవసరమైన ధనాన్ని తామే సంపాదించుకోవటంతో పాటు తామే కుటుంబానికి కాస్త చేదోడుగా తయారవుతూ, తమను తిట్టిన నోళ్ళే పొగిడేలా తయారు కావడానికి అవసరమైన ఎన్నో పునాది స్థాయి ఇన్నోవేషన్లను 'పల్లెసృజన' వెలుగులోకి తెచ్చింది. ఏ పని చేస్తున్నామన్నది ముఖ్యం కాదు, తాము చేస్తున్న పని ఎంత మందికి ఉపయోగ పడుతున్నది, దానివల్ల తాము ఎంత సంపాదిస్తున్నాము, గతంకన్నా ఇప్పుడు మనపైన ఎంత గౌరవం పెరిగింది అన్నది ఆలోచిస్తే చాలు మీ భవిష్యత్తును మీరే తీర్చి దిద్దుకున్నవారు అవుతారు. ఈ పరంపరలో 2021 జులై–ఆగస్టు సంచిక నుండి యువత ఉపాధి కొరకు వెలుగులోకి వచ్చిన ఇన్నోవేషన్లను గురించి తెలియజేస్తోంది 'పల్లెసృజన'.

## ఇబ్బంది పడుతున్న గ్రామ ప్రజలకు రవాణా సౌకర్యాల కల్పనతో ఉపాధి

'గ్రామీణ రవాణా వ్యవస్థ' అనగానే ముందుగా గుర్తుకొచ్చేది "ఎద్దుల బండి". గ్రామాల్లో ఈ ఎద్దుబండే రైతుకు 'కారు, లారీ, ఆటో, ట్రాలీ, ట్రాక్టరు'. చిత్రకారులు వేసే గ్రామం చిత్రాల్లో ఎద్దులబండి లేకుండా చిత్రానికి పరిపూర్ణత్వం ఉండదు. అంతెందుకు ఎద్దులబండికి చెందిన ఏ పాటయినా, కథయినా, జ్ఞాపకమయినా అవి తప్పక 'మధుర స్మృతులే' అన్న విషయం ఏ వయసు మళ్ళిన రైతును అడిగినా తెలుస్తుంది.

తెలుగు జానపద పాటల రచయితగా పేరుగాంచిన 'గోరటి వెంకన్న గారు' ఎద్దుల బండి ప్రాముఖ్య తను తన పాటలోని ఒక చరణం ద్వారా వివరించారు అది....

**"ఇల్లు కట్టుకొనె ఇటుకల రాయితొ,**
**సెలకల చల్లే ఎరువు కుళ్ళుతో**
**ఎద్దుబండి ఉన్నోని సేతిలో ఏడాదంతా పని దొరికేది**
**టాటా ట్రాక్టరు టక్కరిచ్చినాదో నా డొంక దారిని**
**నా ఎద్దుబండి గిల్లెగిరిపడ్డదమ్మో నా పల్లెల్లోన"**

అంటూ ఎద్దులబండి రైతుకు ఏడాదంతా జీవనాధారంగా ఉండేదన్నాడు.

ఎద్దుల ఖరీదు సామాన్య రైతు కొనలేనిదిగా మారడం, ఎద్దులు కొన్నా వాటి పోషణ భారం విపరీతంగా పెరిగిపోవడం, పొలం



పనులకే కూలీలు దొరికే పరిస్థితి లేని నేటి రోజుల్లో ఎద్దుల ఆలనా పాలనా చూసుకునే మనిషి కరువవటం.... పశువుల మేత లభించటం కష్టమవటం వల్ల ఎంతోమంది రైతులు ఎద్దుల పోషణ నుండి బయటకు వస్తున్నారు.

గ్రామీణ రవాణా వ్యవస్థలో ప్రధానమైనవి రైతు ఇంటినుంచి పొలానికి ఎరువులు విత్తనాలు చేరవేయటం, పొలం నుండి పండిన పంట దిగుబడులను ఇంటికి లేదా కల్లాలకు చేరవేయటం, నూర్పిడి తర్వాత పంటను మార్కెట్‌కు తరలించడం, గ్రామానికి దూరంగా వున్న పొలాలకు రైతు కూలీలను చేరవేయడం లాంటివి అనునిత్యం జరిగే కార్యక్రమాలు. రవాణా అవసరాలు ఎక్కువయ్యాయి కానీ, రవాణా సాధనాలు గ్రామాల్లోకి ఎక్కువగా రాలేదు. ఆటోలు ప్రధానంగా మనుషుల రవాణాకే పనికి వస్తాయి. దీంతో గ్రామ ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ పరిస్థితుల్లో గ్రామీణ రవాణా సౌకర్యం కొరకు అనేక ఇన్నోవేషన్లను గ్రామాల్లోనే తయారు చేస్తున్నారు. వాటి పని తీరు, వివరాలను మీకు తెలియజేసి, తద్వారా ఉపాధి పొందేందుకు 'పల్లెసృజన' అందిస్తున్న "బైక్ ట్రాలీ" వివరాలు.

**బైక్ (మోటార్ సైకిల్) ట్రాలీ:**

రవాణా వ్యవస్థ ఆధునీకరణ తర్వాత గ్రామాల్లో ఎక్కువ మంది రైతులకు మోటార్ సైకిల్ తప్పనిసరి అయిపోయి ప్రస్తుతం దాదాపు ప్రతి ఇంటికీ ఒక మోటార్ సైకిల్ తప్పనిసరిగా వుంటోంది. దీంతో రవాణా సౌకర్యం కల్పించవచ్చన్న ఆలోచనతో ఉభయ తెలుగు రాష్ట్రాల్లోని ఎంతోమంది రైతులు, తమ సృజనాత్మకతతో పునాది స్థాయి ఇన్నోవేటర్లుగా మారి, ఆ మోటార్ సైకిల్‌కే ఒక ట్రాలీని తయారు చేసి విజయవంతంగా ఈ సమస్యకు ఒక అద్భుత పరిష్కారం కనుగొన్నారు. ఈ మోటార్ సైకిల్ ట్రాలీ తయారు చేసే వారిలో ఆంధ్రప్రదేశ్ లోని గుంటూరు జిల్లా చిలకలూరి పేట సమీపంలో 'కొండాలు' అనే ఆవిష్కర్త మోటార్ సైకిల్ ట్రాలీలను తయారు చేసి రైతాంగానికి



మల్లయ్య తయారు చేయించుకున్న మోటార్ సైకిల్ ట్రాలీ



రైతు భాస్కర్‌రెడ్డి తయారు చేయించుకున్న ట్రాలీ

అందిస్తూ, గ్రామీణ రవాణా వ్యవస్థకు తనవంతు తోడ్పాటును అందిస్తున్నాడు. ఈ ట్రాలీని మోటార్ సైకిల్‌కు తగిలించుకోవటం, విడదీయ టానకి చాలా తక్కువ సమయం పడుతుంది. ఎంతో సులభం కూడా.

ఈ మోటార్ సైకిల్ ట్రాలీ ద్వారా 3–4 క్వింటాళ్ళ బరువు గల ఎరువులు, పంట దిగుబడులను సునాయాసంగా రవాణా చేసుకోవచ్చు. దీని ద్వారా యువకులు ఉపాధి కూడా పొందవచ్చు. కొందరు యువకులకు ప్రమోటార్ సైకిళ్లు ఉంటాయి. వారు ఏ పనీ పాట లేక జులాయిగా తిరుగకుండా, కుటుంబ ఆదాయం పెంచటం కోసం తమ మోటార్ సైకిల్‌కు ట్రాలీ ఏర్పాటు చేసుకుని రైతుల కూలీలను గ్రామం నుండి పొలానికి, పొలం నుండి గ్రామానికి తరలించడం, రైతుకు పొలంలో అవసరమైన ఎరువులు, లగేజిని పొలానికి చేరవేయడం లాంటిపనుల ద్వారా తామే స్వయం ఉపాధి ద్వారా సంపాదించుకుంటే, గ్రామీణులకు ఉపయోగ పడటంతో పాటు, ఊర్లో కాస్త మంచి పేరు, కొంత ఆదాయం సమకూర్చుకుంటున్నారు.

పందిరి వ్యవసాయం చేసేవారు ఈ మోటార్ సైకిల్ ట్రాలీని వినియోగించుకోవటం ద్వారా పందిళ్లలో తెంపిన కూరగాయలను నేరుగా ట్రాలీలో వేసుకుని ఇంటికి లేదా మార్కెట్‌కు తరలించడంతో బరువులు మోయాల్సిన అవసరం తప్పుతుంది. పందిరి వ్యవసాయంలో పంటకు పురుగు మందులు పిచికారి చేయటానికి కూడా ఈ ట్రాలీ ఉపయోగ పడుతుంది. ట్రాలీలో నీటి డ్రమ్మును స్ప్రేయర్‌ను ఏర్పాటు చేసుకోవటం ద్వారా అలుపు లేకుండా పంటకు పురుగు మందు పిచికారి చేసుకోవచ్చు.

పండ్ల తోటల యజమానులకు ఈ మోటార్ సైకిల్ ట్రాలీ ఒక వరమే అని చెప్పవచ్చు. ఎందుకంటే పండ్లను తెంపి పొలంలో ఒకచోటికి చేర్చాలంటే తప్పక మనుషులు మోయాల్సిన పరిస్థితి. అందుకు తగిన బలమున్న కూలీల లభ్యత కూడా కష్టమే. కాబట్టి ఈ ట్రాలీని ఉపయోగించుకోవటం ద్వారా నేరుగా చెట్టు వద్దకే మోటార్ సైకిల్‌ను తీసుకు వెళ్ళి ఆ చెట్టు పళ్ళను తెంపి ట్రాలీలో వేసుకోవటం ద్వారా ఈ భారం మోసే కూలీల అవసరం తప్పుతుంది.

నాగర్ కర్నూలు జిల్లాకు చెందిన మల్లయ్య అనే రైతు, విశ్రాంత ఆర్టీసీ డ్రైవర్ ఈ సమస్యకు పరిష్కారంగా తన మోటార్ సైకిల్‌కు ట్రాలీ ఏర్పాటు చేసుకుని, తన పొలం నుండి ప్రత్తిని ఇంటికి చేరవేయటానికి వినియోగించుకున్నాడు. అలాగే నిజామాబాద్ జిల్లాకు చెందిన 'భాస్కర రెడ్డి' అనే రైతు తన మోటార్ సైకిల్‌కే ఒక ట్రాలీ



తయారు చేయించుకుని, అందులో తన పొలానికి కూలీలను తరలించ డమే కాదు, పొలానికి అవసరమైన ఎరువులు చేరవేయడం, పొలం నుండి వ్యవసాయ దిగుబడులను ఇంటికి చేరవేయటం లాంటి పనులన్నీ ఈ ట్రాలీతోనే చేసుకుంటున్నాడు.

ఈ ట్రాలీ కేవలం రైతులకే కాదు, చిన్న చిన్న వ్యాపారస్తులు గ్రామాల్లో వ్యాపారం చేసుకుంటుంటే, మరికొందరు గృహ నిర్మాణానికి సంబంధించిన ఇటుకలు, ఇసుక, కంకర లాంటివి చేరవేసుకోవటానికి కూడా వాడుకుంటున్నారు.

ఇక్కడ గమనించాల్సింది ఏమిటంటే.... ప్రస్తుతం దాదాపు ప్రతి ఒక్కరికీ మోటార్ సైకిల్ వుంది. దానికి అనుసంధానం చేసేదే ఈ ట్రాలీ. కాబట్టి ట్రాలీతో అవసరం లేదు అనుకున్నపుడు దాన్ని విడదీసి మోటార్ సైకిల్‌ను తమ అవసరాలను వినియోగించుకోవచ్చు.

ఇక్కడ రైతాంగం గుర్తించాల్సిన ముఖ్యమైన అంశం ఒకటుంది. ఈ గ్రామీణ రవాణాకు సంబంధించిన ఏ వాహనాలకు ఇప్పటి వరకు ఆర్.టి.ఎ. శాఖ అనుమతి లేదు కాబట్టి రాష్ట్రీయ, జాతీయ రహదారులపై తిరిగే అర్హత లేదు. అలా తిరిగితే ఆ శాఖ అధికారులు పెట్టే ఇబ్బందులకు గురి కావాల్సి వుంటుంది. ఒకవేళ తనిఖీ చేసే అధికారి రైతు కుటుంబానికి చెందిన వాడైతే పరిస్థితిని అర్థం చేసుకుని, మీ ఊర్లో, పొలాల్లో తిప్పుకో కాని, ఇలా రోడ్లపైకి రావద్దు అని హెచ్చరించి పంపుతాడు. కాబట్టి రైతులు వీలైనంత వరకు ఈ వాహనాలను మీ గ్రామాల్లో, పొలాల్లో మాత్రమే వినియోగించుకుని ఉపాధి పొందాలని విజ్ఞప్తి చేస్తోంది పల్లెసృజన. ఈ వాహనాలను పట్టణాలలో తిప్పటానికి ప్రయత్నించకండి. మీ ఊర్లో, పొలం పనుల కోసం మాత్రమే వినియోగించుకోండి. త్వరలోనే రవాణా శాఖ వారు కూడా ఇటువంటి వాహనాలకు అనుమతి ఇస్తారని ఆశిద్దాం.

ఈ దిశలో 'పల్లెసృజన' తనవంతు ప్రయత్నాన్ని తప్పక కృషి చేస్తుంది.

**ఈ ట్రాలీ కావాలనుకున్న వారు సంప్రదించండి :**

**వీరరాఘవరెడ్డి, ఫోన్: 8125799904**

**సుభాష్ చందర్, ఫోన్: 9652801700**

# భూమి ఉండి, వ్యవసాయం చేసుకోలేని వారికి పరిష్కార పంట 'కుంకుడు'

ఎక్కువ పొలం ఉంది అంటే వారి ఆర్థిక పరిస్థితి కూడా బాగా ఉంటుంది అనుకుంటూ ఉంటారు చాలా మంది. ఈ ఊహ కొంత వరకు నిజమే. ఎక్కువ పొలం ఉండటం వల్ల తాము స్వంతంగా వ్యవసాయం చేసుకోలేక, కూలీలు లభించక, భూమినే నమ్ముకున్న కుటుంబాలు కాబట్టి వాటిని అమ్ముకోవటానికి మనసు రాక, ఎప్పటికైనా మంచి రోజులు రాకపోతాయా అని ఎదురు చూస్తున్న వారు కూడా ఉన్నారన్నది వాస్తవం.

ఇటువంటి వారి కోసం నల్గొండ జిల్లా, చందంపేట మండలం, పోలేపల్లి వాస్తవ్యులు 'లోకసాని పద్మారెడ్డి' అనే రైతు చేసిన ప్రయోగం ఆచరణీయంగా తన పొలాన్ని సస్యశ్యామలం చేసుకోవటమే కాదు, తక్కువ కష్టంతో అధిక ఆదాయాన్ని పొందుతున్నాడు.

1200 చెట్లు తెచ్చి, ఎకరాకు 100 చెట్ల చొప్పున 12 ఎకరాల్లో వాటిని నాటించాడు. తన ఊరివారు, మిత్రులు వచ్చి ఈ కుంకుడు చెట్ల తోట చూసి "నీకేమైనా పిచ్చా ఎవరైనా కుంకుడు చెట్లు నాటుకుంటారా? ఇంకే చెట్లు దొరకలేదా నీకు. ఏదో కుంకుడు చెట్లు చేలో ఒకటి రెండు వేసుకుంటే చాలు ఇలా తోట ఎవరైనా పెడతారా పటేలా?" అని ఎగతాళి చేశారు. కానీ తాను అనుకున్నది వేరు, తన ఆలోచన వేరు. తాను వేరే ఏ చెట్లు పెట్టినా వాటికి అందించగలిగేంత నీటి లభ్యత తనవద్ద లేదు. ఇవైతే నీరు పెట్టాల్సిన పని లేదు, మొండి చెట్టు కాబట్టి బతికి పోద్దిలే అనుకున్నాడు.



ఇప్పుడు కుంకుడు కాయలను కిలో 130 చొప్పున అమ్ముతున్నాడు. ప్రస్తుతం ఒక్కో చెట్టుకు సరాసరిన 50 కిలోల దిగుబడి వస్తోంది. వాటిని అమ్మగా గత సంవత్సరం 70 లక్షలకు పైగా ఆదాయం లభించింది. ఇలా ఒక్కసారి నాటి, కేవలం మూడు నాలుగు సంవత్సరాలు వాటిని కాపాడుకుంటే రైతుకు ఊహించని ఆదాయం వస్తుంది. పెద్ద కమతాలున్న, వ్యవసాయం చేసుకోలేక బీడు భూములుగా మారుస్తున్న రైతులు ఈ పద్ధతిని ఉపయోగించుకుని, అధిక ఆదాయం పొందాలని కోరుకుంటున్నాడు పద్మారెడ్డి.

ఏ పండ్ల తోట వేసినా వాటిని సంరక్షించటానికి అయ్యే ఖర్చు తడిసి మోపెడు అవుతుంది కాబట్టి కుంకుడు చెట్లు నాటడం వల్ల ఒక్కసారి పెట్టుబడి పెడితే తమ జీవిత కాలం పాటు ఆదాయం పొందవచ్చు. అంతేగాని, సుబాబూల్, నీలగిరి లాంటి చెట్లను నాటుకుని నష్టపోవద్దు అంటున్నాడు పద్మారెడ్డి.

**కుంకుడు విత్తనాలు కావలసిన వారు సంప్రదించండి:**

**సృజనాత్మక రైతు పద్మారెడ్డి ఫోన్ నెం. 9948111931.**

విశేషాలు

# జనవరి - ఫిబ్రవరి 2024 లో జరిగిన 'పల్లెసృజన' విశేషాల చిత్రాలు



8-2-2024 న హైదరాబాద్‌కు చెందిన 'యునైటెడ్ వేస్' సంస్థ బృందం పల్లెసృజన కార్యాలయాన్ని సందర్శించి, గ్రాస్‌రూట్స్ ఇన్నోవేషన్లను పరిశీలించడమైనది.



28-1-2024న విజయవాడలో భారత పర్యావరణ సంరక్షణ సంస్థ చీఫ్ 'గోపాల్ ఆర్య' గారిచే 'పల్లెసృజన' నవంబర్-డిశంబర్-23' సంచికను ఆవిష్కరింపజేస్తున్న పర్యావరణవేత్త 'కొమెర జాజి'.



జనవరి 20-21వ తేదీలలో ఏరువాక ఫౌండేషన్ వారు నిర్వహించిన 'కిసాన్ మహొత్సవ ప్రదర్శన'ను మల్లారెడ్డి వ్యవసాయ కళాశాలలో ఏర్పాటు చేసిన స్టాల్‌ను కళాశాల డీన్ రాజిరెడ్డి, పద్మశ్రీ పురస్కార గ్రహీత చింతల వెంకట్ రెడ్డి, ఏరువాక ఫౌండేషన్ డైరెక్టర్ రాఘవరావు తదితరులు 'పల్లెసృజన' స్టాల్‌ను సందర్శించారు.






27 జనవరి, 2024న నిజామాబాద్ లో 'కాకతీయ శాండ్ బాక్స్', 'ఎఐసిఐసి-సిబిఐటి వారు నిర్వహించిన 6వ 'డెవలప్‌మెంట్ డైలాగు' ప్రదర్శనలో 'పల్లెసృజన' ఇన్నోవేటర్లు పాల్గొని తమ ఇన్నోవేషన్‌లను ప్రదర్శించడం జరిగింది.




14 ఫిబ్రవరి, 2024న జరిగిన ఒక కార్యక్రమంలో 'HYSES' పురస్కారాలు పొందిన మన 'పల్లెసృజన' ఇన్నోవేటర్లు 1. మోధా శివకుమార్, 2. శీలం సత్యనారాయణ రెడ్డి, 3. ఖాజా మొయినుద్దీన్ లు.



7 ఫిబ్రవరి, 2024న హైదరాబాద్ లోని 'వర్ధమాన్ ఇంజనీరింగ్ కళాశాల' అధ్యాపక బృందం 'పల్లెసృజన' కార్యాలయాన్ని సందర్శించి, పునాది స్థాయి ఇన్నోవేషన్లను పరిశీలించడం జరిగింది.



26 జనవరి, 2024న భూపాలపల్లె జిల్లా కేంద్రంలో జరిగి గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర మంత్రి శశిధర్ గారికి మన 'పల్లెసృజన' ఇన్నోవేటర్ శశిధర్ తన ఇన్నోవేషన్ 'పంట మొక్కలకు ఎరువులు వేసే పరికరం' పనితీరును వీడియో ద్వారా చూపిస్తున్న చిత్రం.





26 జనవరి, 2024న కామారెడ్డి జిల్లా లోని 'దోమకొండ కోట'లో జరిగిన సాంస్కృతిక మేళాలో గ్రాస్‌రూట్స్ ఇన్నోవేషన్‌లను గూర్చి కామారెడ్డి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ గారికి వివరిస్తున్న సుభాష్ చందర్, ఈ సందర్భంగా కలెక్టర్ చే చిరు సత్కారం గైకొన్న చిత్రం.



14 ఫిబ్రవరి, 2024న టిఎస్‌ఐసి వారు నిర్వహించిన 'వన్ డిస్ట్రిక్ట్ వన్ ఎగ్జిబిషన్'లో భాగంగా కొత్తగూడెం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ఇన్నోవేషన్ల ప్రదర్శనలో పల్లెసృజన ఇన్నోవేషన్ల ప్రదర్శనను తిలకిస్తున్న సందర్శకులు.



2024 గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ గవర్నర్ శ్రీ అబ్దుల్ నజీర్ గారి ఆహ్వానం అందుకున్న 'పల్లెసృజన' కుటుంబ సభ్యుడు, పల్నాడు జిల్లా కారెంపూడి నివాసి, 'పర్యావరణవేత్త' కొమెర జాజి గారు గవర్నర్ ఇచ్చిన తేనీటి విందులో పాల్గొని తాను రచించిన 'ప్రకృతి వైద్యం' పుస్తకాన్ని, గవర్నర్ గారికి అందజేస్తుప్పటి చిత్రం.



30 జనవరి, 2024న తిరుపతి వ్యవసాయ విశ్వ విద్యాలయం ప్రాంగణంలో 'స్టార్టప్ ప్రోగ్రాం సక్సెస్' కార్యక్రమంలో చిత్తూరుజల్లా, పలమనేరుకు చెందిన మన ఇన్నోవేటర్ గురుమూర్తిని సన్మాన పత్రంతో అభినందిస్తున్న యూనివర్శిటీ సిబ్బంది.

# 'జి-20' 'సి-20' 'లైఫ్' అంతర్జాతీయ శిఖరాగ్ర సమావేశ సమ్మతులు



## లైఫ్ (LiFE)
### పర్యావరణ రక్షణకై జీవన విధానం
### (Lifestyle for Environment)

పర్యావరణంపై మానవుల ప్రభావం తగ్గించడానికై అంతర్జాతీయంగా వివిధ స్థాయిలలో అనేక సంస్థలు, కూటములు పని చేస్తున్నాయి. తమతమ పరిధులలో పని చేసే ఈ వ్యవస్థలు వాతావరణ పాలనకి శాస్త్రీయ, ఆర్థిక, రాజకీయ రూపాలలో సహాయం అందిస్తాయి. ఈ నియంత్రణ వ్యవస్థల ఏర్పాటుకి, ఖర్చు చేసిన వనరులకి, శ్రమకి తగ్గ ఫలితాలు అందటం లేదు. కారణం తీసుకున్న నిర్ణయాలు, కల్పించుకున్న ఒప్పందాలు సరియైన పద్ధతిలో అమలు కావటం లేదు.

(గత సంచిక తరువాయి)

### పూర్వ "జి-20" శిఖర సమావేశాలలో 'లైఫ్' వివిధ అంశాలు

యునైటెడ్ కింగ్‌డమ్ లో 2021లో జరిగిన 'సిఓపి-26' సందర్భంగా 'గ్లాస్గో'లో నిర్వహించిన వాతావరణ సమావేశంలో భారత ప్రధాని నరేంద్ర మోదీ గారు "పర్యావరణానికై జీవన విధానం (లైఫ్)" ను ప్రవేశ పెట్టారు. ఈ సందర్భంలో 'లైఫ్'ను ఒక అంతర్జాతీయ ప్రజా ఉద్యమంగా చేపట్టాలని, అనాలోచిత, విధ్వంసక వినియోగ స్థానంలో ఆలోచనతో కూడిన అవసరమైన వాడకం ఉండాలని వ్యక్తులకు, ప్రపంచ సంస్థలకు, ప్రపంచ ప్రజా సమూహాలకు పిలుపునిచ్చారు.

చాలా కాలం నుంచి పర్యావరణం మరియు వాతావరణం అన్నవి 'జి-20' చర్చల్లో భాగంగా వస్తున్నాయి. 2017 నుంచి 2021 వరకు 'జి-20'కి అధ్యక్షత వహించిన దేశాలన్నీ కూడా వాతావరణాన్ని కాపాడుకోవాలని, మన భూ గ్రహాన్ని సంరక్షించుకోవాలని చెపుతూనే ఉన్నాయి. దీనిని సాధించే క్రమంలో వాతావరణ రక్షణకి అధిక నిధులను కేటాయించటం, తగ్గ సాంకేతిక పరిజ్ఞానాన్ని మార్పిడి చేసుకోవటం,



పునరుత్పాదక శక్తిని నిబద్ధతతో ప్రోత్సహించటం లాంటి అనేక సూచనలు ఉన్నాయి.

2022లో ఇండోనేషియాలో జరిగిన 'జి-20' సమావేశాలలో సమగ్ర పోషక విలువలు, పేదరికం, అభివృద్ధి, సంరక్షణ లాంటి అంశాలు ప్రస్తావించబడినవి. ఈ సందర్భంలో ఇండోనేషియా 'జి-20' సమావేశాల్లో భాగంగా వివిధ దేశాల పర్యావరణ మంత్రులు ప్రపంచం లోని సాంస్కృతిక వైవిధ్యమే స్థిరమైన జీవితానికి పునాది అని గుర్తించారు. ఇదే సమావేశంలో మన జీవన విధానంలోని కొన్ని అంశాలు నేరుగా పర్యావరణంపై ప్రభావం చూపుతాయని తీర్మానించారు. జీవన విధానానికి సంబంధించిన అంశాలు స్థానికంగా ఏ ప్రాంతానికి ఆ ప్రాంతం యస్‌డిజి లను స్థానికతకు అనుబంధంగా మార్చుకుని జీవన విధానాలతో ముడి పెట్టడానికి పూర్తి మద్దతును కొనసాగించాలని 'జి-20' వేదిక నిర్ణయించింది. ఇదే సందర్భంగా సమావేశమైన వివిధ దేశాల వ్యవసాయ మంత్రులు ఆహార కొరత, పర్యావరణ నష్టాన్ని కొలమానం చేయడానికి సాంకేతిక వేదికకు మద్దతును వక్కాణించారు.

### భారత దేశ అధ్యక్షతన 'సి-20 లైఫ్' వర్కింగ్ గ్రూప్

భారత దేశ అధ్యక్షతన 'జి-20' లో భాగంగా 'సి-20' విభాగంలో 'లైఫ్' పేరిట ఈ వర్కింగ్ గ్రూప్‌ని మొదటి సారిగా ప్రవేశ పెట్టబడింది. ఇది ప్రపంచ పర్యావరణ పాలనలో సాంస్కృతిక మరియు విలువలతో కూడిన మార్పులు తప్పనిసరి అన్న తరుణంలో సమయానుకూలంగా ప్రవేశ పెట్టడమైనది.

ఈ వర్కింగ్ గ్రూపు, పునాది స్థాయి ఇన్నోవేషన్లు, పంచ తత్వాలు, ఆహారము, అనాదిగా భారత సాంప్రదాయ జ్ఞానము, జీవన పద్ధతులు, నీరు, నివాసము, వ్యర్థాలు, పరిశ్రమలు, విద్యా విధానము మొదలైన అంశాలపై విడివిడిగా చర్చించడం జరిగింది. ఇందులో భాగంగా 'నందూర్‌బార్' ప్రాంతంలో ఉన్నత విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు సామూహికంగా ప్రకృతిపై ఆధారపడిన సమస్యలపై సమాధానాలు మరియు 'లైఫ్ పై నందూర్‌బార్ మార్గం' నిర్వహించడం జరిగింది. వివిధ అంశాలపై జరిగిన అనేక సమావేశాలు, సదస్సులు, కార్యశాలలు, ఆన్‌లైన్ మీటింగ్‌లలో సంబంధిత భాగస్వాములు పాల్గొని, మానవ జీవితానికి సంబంధించిన అనేక దృక్కోణాలపై కూలంకషంగా చర్చలు జరిపి, జీవన దృష్టి, జీవన విధానంపై అనేక సూచనలు ఇవ్వటం జరిగింది.

భవిష్యత్తులో జరిగే 'జి-20' సదస్సులలో 'లైఫ్' కార్యక్రమాన్ని కొనసాగించటం కోసం వివిధ దేశాలు కొన్ని సూత్రాలపై అధార పడి, మంచి సూచనలు ఇచ్చేందుకు ప్రభుత్వేతర సంస్థలను ఏర్పాటు చేయాలని తీర్మానించింది. సుమంగళం (ప్రపంచ శ్రేయస్సు) సాధించే విధంగా సుస్థిర జీవన విధానాన్ని వ్యక్తులు, సమూహాలు చేపట్టాలన్న ఆలోచన ఇప్పుడే ఊపు అందుకుంటోంది.

'లైఫ్' వర్కింగ్ గ్రూప్ ఆధారంగా అనేక అంశాలపై చేసిన తీర్మానాలు ఈ క్రింద పొందుపర్చ బడ్డాయి.

### సూచనలు - పరిణామాలు

1. విలువల ఆధారంగా, సుస్థిర ప్రగతిని అంచనా వేసే చట్రాన్ని తయారు చేసి, అన్ని దేశాలకు మార్గదర్శకత్వం వహించేందుకు తగ్గ ఏర్పాట్లు చేయటం.

(సశేషం - వచ్చే సంచికలో.....)

# సోలార్ కంచెలు వద్దు - జీవ కంచెలు ముద్దు

## పొలం గట్లు కూడా రైతుకు ఆదాయం ఇచ్చేలా ....



- పల్లె వీరరాఘవ రెడ్డి

ఉభయ తెలుగు రాష్ట్రాల నుండి ఇటీవల చాలా మంది రైతులు ఫోన్ చేసి, తమ పొలాలకు అడవి పందులు, కోతులు, జింకలు, దొంగల బెడద చాలా ఎక్కువ అవుతోంది, పొలానికి కంచె వేయించాలి అనుకుంటున్నాము. ఎవరైనా ఉన్నారా అంటూ కొంత మంది, సోలార్ కంచె వేయిస్తే ఎలా ఉంటుంది అని కొంతమంది రైతులు అడుగుతున్నారు. ఇందుకు పల్లెసృజన ఇచ్చే సలహా విని చాలా మంది రైతులు తమ సంతృప్తిని వ్యక్తం చేశారు.

పొలాలకు ఇనుప కంచె వేయటం అనేది చాలా ఖర్చుతో కూడుకున్న పని, పైగా ప్రతి 3–4 సంవత్సరాలకు ఒకసారి ఆ కంచెను మరమ్మత్తులు చేయాల్సి ఉంటుంది. పైగా దానివల్ల ఎటువంటి ఆదాయం ఉండదు. కేవలం తమ పొలం లోకి ఇతర జంతువులు రాకుండా కాపాడటం మాత్రమే కొంత వరకు చేస్తుంది. సోలార్ కంచె ఏర్పాటు చేసుకున్నా సరే ప్రతి 4–5 సంవత్సరాలకు ఒకసారి బ్యాటరీలు మార్చుకోవటం, సోలార్ ప్యానల్లు ఏవైనా పాడైపోతే వాటిని మార్చుకోవటం లాంటి ఖర్చులు కూడా రైతుకు తడిసి మోపెడు అవుతాయి. కాబట్టి రైతు సోదరులందరికీ 'పల్లెసృజన' అందించే సలహా ఏమంటే......

ఇనుప కంచెలు ఏర్పాటు చేసుకుని నష్టపోకుండా, "వాక్కాయ" మొక్కలను పొలం గట్ల చుట్టూ నాటినట్లయితే అవి ఒక సంవత్సరానికే బాగా ఎదిగి, మంచి దడిగా ఏర్పడి పిల్లి కూడా దూరలేనంత గుబురుగా పొలం గట్టు తయారవుతుంది. ఆ తర్వాత మూడవ సంవత్సరం నుండి వాక్కాయ పంట కాపుకు వస్తుంది. మొదటి సంవత్సరం 5 నుండి 15 కిలోల వరకు దిగుబడి వస్తుంది, 6 సంవత్సరాల తర్వాత పొలం యొక్క బలాన్ని బట్టి 30 నుండి 50 కిలోల వరకు ఒక్కో మొక్క నుండి వాక్కాయల దిగుబడి వస్తుంది.

వాక్కాయ ఎక్కువగా ఆంధ్రప్రదేశ్‌లో దొరికే ఒక పండు. ఇవి



చూడటానికి ద్రాక్షపళ్లకంటే చిన్నవిగా ఉంటాయి. వీటిని కూరలలో పులుపుకు, పచ్చళ్ళకు ఉపయోగిస్తారు. పులిహోర, మాంసం వాక్కాయ, వాక్కాయ పచ్చడి వంటి అనేక రకాల వంటలను తయారు చేస్తారు. అడవులలో సహజసిద్ధంగా పెరిగే ఈ మొక్కల నుండి పండ్లు వానాకాలంలో కొన్ని రోజులు మాత్రమే లభిస్తాయి. జవటిని సాధారణంగా భారతీయ ఊరగాయలు, సుగంధ ద్రవ్యాలలో ఒక రుచికోసం కలిపే పదార్థంగా ఉపయోగిస్తున్నారు. వాక్కాయలను 'కాన్ బెర్రీస్' అని కూడా అంటారు. వీటిలో మధుమేహాన్ని (చక్కెర వ్యాధి) నివారించే ఎన్నో ఔషధ గుణాలు ఎక్కువగా ఉన్నాయని జర్మనీ లోని డ్యుసెల్ డోర్ఫ్ యూనివర్శిటీ శాస్త్రవేత్త 'అనా రోడ్రిగ్స్' తెలిపారు. ఈ వాక్కాయ వగరుగా, పుల్లగా ఉంటుంది. భారత క్రాన్ బెర్రీస్‌గా పిలవబడుతూ మూత్ర పిండాలలో రాళ్ళని కరిగించేవిగా, మూత్ర నాళాలని శుభ్రపరిచేవిగా ప్రసిద్ధి చెందినవి. విటమిన్–సి అధికంగా ఉన్న ఈ వాక్కాయ అద్భుతమైన యాంటీ బాక్టీరియల్, మరియు యాంటీ ఇన్ఫలమేటరీ గుణాలు కలిగి ఉంటుంది. ఉబ్బసం చికిత్స నుంచి చర్మ వ్యాధుల వరకు, వాక్కాయలు శరీరానికి చాలా ప్రయోజనాలను చేకూరుస్తాయి.

వగరు, పులుపు కలిసిన ఈ వాక్కాయలో అధికంగా ఫైబర్ ఉంటుంది. ఉదర సమస్యలను నివారించడానికి ముఖ్యంగా అజీర్ణం, గ్యాస్, ఉబ్బరం తొలగించడానికి సహాయ పడుతుంది. ఎండిన పండ్ల పొడిని నీటితో కలిపి తీసుకుంటే కడుపుని తేలిక పరుస్తుంది. జీర్ణ వ్యవస్థ పనితీరును మెరుపు పరిచి, ఆకలిని పుట్టేలా చేస్తుంది.

ఇలా ఇంకా ఎన్నో రకాల ఆరోగ్య సమస్యలకు ప్రకృతి ప్రసాదించిన వరం ఈ వాక్కాయ. కాబట్టి దీనికి భవిష్యత్తులో అందర ఇలా వేస్తే ఖరీదు తగ్గి నష్టం వస్తుందేమో అని భయపడాల్సిన పని లేదు. దీనికి ఎప్పుడూ గిరాకీ ఉంటుంది.

ప్రస్తుతం వీటి మార్కెట్ విలువ కిలో 20 రూపాయల నుండి 50 రూపాయల వరకు ఉంది. కాబట్టి రైతులు ఈ వాక్కాయ మొక్కలను కంచెలుగా వేసుకోవటం వల్ల తమ పొలం గట్ల నుండి ఆదాయం పొందటంతో పాటు, తమ పొలంలోని పంటలను ఇతర జంతుజాలం నుండి రక్షించుకోవచ్చు.

ఈ మొక్కలు వివిధ ప్రాంతాల్లోని నర్సరీల నుండి రైతులు పొందవచ్చు. ఈ మొక్కలు ఒక సంవత్సరం వయసు నుండి 3 సం.ల వయసు గల మొక్కలు లభ్యమవుతున్నాయి. రైతు ఆర్థిక స్థోమతను బట్టి మీకు అవసరమైన మొక్కలను కొనుగోలు చేసుకుని, వారి సలహా మేరకు మీ పొలాల గట్ల వెంట వాటిని నాటుకుని, అనవసరమైన నష్టాలకు గురి కాకుండా అధిక ఆదాయాన్ని కూడా పొందాలని కోరుకుంటోంది పల్లెసృజన. ఆయా ప్రాంతాల రైతులకు వాక్కాయ మొక్కలు లభించే నర్సరీల వివరాలు.....

ఉత్తరాంధ్ర ప్రాంత రైతులు పశ్చిమ గోదావరి జిల్లా, కుక్కునూరు మండలం లోని అల్లిగూడెం గ్రామంలో గల 'అమరావతి ప్లాంటేషన్' యజమాని కె.ఎ. సీతారామయ్య గారి ద్వారా మీకు అవసరమైన మొక్కలను పొందవచ్చు. మీ పొలంలో ఎంత దూరంలో మొక్కలను నాటుకోవాలి, ఎలా నాటుకోవాలి అనే సలహాలను కూడా వారు అందిస్తారు. అవసరమనుకుంటే వారి సాంకేతిక బృందం మీ వద్దకు వచ్చి కొన్ని మొక్కలు ఎలా నాటాలో చూపించి మరీ వెళ్తారు.

**సీతారామయ్య ఫోన్ నెంబర్లు : 9346477544 / 9701846494**



రైతులకు అవసరమైన ఇతర మొక్కలు కూడా వీరివద్ద లభ్యమవుతాయి.

గుంటూరు, కృష్ణా, ప్రకాశం మరియు రాయలసీమ ప్రాంత రైతులకు సమీపంలో గల నర్సరీ బి.ఎన్. రెడ్డి నర్సరీ, అనుమర్లపూడి గ్రామం, నందివెలుగు రోడ్, గుంటూరు జిల్లా నుండి పొందవచ్చు. వీరివద్ద 'వాక్కాయ మొక్కలతో పాటు ఇగంధం, మహోగని, ఎర్రచందనం, అగార్ ఉడ్ మరియు అన్ని రకాల మొక్కలు లభిస్తాయి. వీరిచ్చే సలహా ఏమంటే 'జీవ కంచె'లో వాక్కాయ మొక్కలతో పాటు, అక్కడక్కడా మహోగని లాంటి మొక్కలు కూడా నాటుకున్నట్లయితే, పొలం చూడటానికి అందంగా ఉండటంతో పాటు, ఆ చెట్ల నుండి కూడా ఆదాయాన్ని పొందవచ్చు అంటాడు నర్సరీ యజమాని బాలనాగిరెడ్డి.



తెలంగాణ ప్రాంతానికి చెందిన రైతులు అమృత నర్సరీ, నేషనల్ హైవే 65, మాంటిస్సోరి స్కూల్ ప్రక్కన, ఆకుపాముల గ్రామం, మునగాల మండలం, సూర్యాపేట జిల్లా నుండి పొందవచ్చు. తమవద్ద కూడా అన్ని రకాల మొక్కలు లభిస్తాయని, 'జీవకంచె' వేయటంలో మా నిపుణులు మంచి అనుభవాన్ని గడించారని, ఒక సంవత్సరం నుండి 3 సంవత్సరాల వయసు గల మొక్కలు తమవద్ద లభిస్తాయని అంటున్నాడు అమృత నర్సరీ యజమాని మధు కుడుమాల.

కాబట్టి రైతు సోదరులు అనవసరమైన రవాణా ఖర్చులు భారం కాకుండా ఏ ప్రాంత రైతులు వారికి సమీపంలో గల



నర్సరీల నుండి వాక్కాయ మొక్కలను తెప్పించుకొని తమ పొలాలకు జీవ కంచె వేసుకోవటం ద్వారా పొలం అందంగా ఉండటంతో పాటు, కోతులు, జింకలు, అడవి పందులు, దొంగల భారి నుండి తమ పంటలను రక్షించుకోవాలని కోరుకుంటోంది 'పల్లెసృజన'.

జీవ కంచె గురించి ఇంకా ఏమైనా వివరాలు కావాలంటే సంప్రదించండి : పల్లె వీరరాఘవ రెడ్డి, ఫోన్ : **81257 99904 / 7989038186**

యూ ట్యూబ్ ఛానల్ లో 'జీవ కంచె లేదా వాక్కాయ మొక్కలతో కంచె అని శోధించి నట్లయితే వాటివల్ల లాభాలు ఆర్జిస్తున్న రైతులను మీరు స్వయంగా చూడవచ్చు. ●

# సమస్యలకు ఆహ్వానం

'పల్లెసృజన' ఇంతవరకు సమాజంలోని సమస్యలకు పరిష్కారాలు (ఇన్నోవే షన్‌లను) వెతికి, వెలుగులోకి తీసుకు రావడానికి స్వచ్ఛందంగా గత 18 సంవత్సరాలుగా ప్రయత్నాలు చేస్తున్నది. వాటివల్ల పునాది స్థాయి ఇన్నోవేటర్ల సృజనాత్మక శక్తి వెలుగులోకి రావటంతో పాటు, ఎంతోమందికి శారీరకంగా, ఆర్థికంగా, సమయ పరంగా ఎంతో లాభం చేకూరింది. అంతే కాక పునాది స్థాయి ఇన్నోవేషన్లు ఎన్నో అందుబాటులోకి రావటం, గ్రామాల్లోనే ఎంతోమందికి ఉపాధి లభించటం జరిగింది.

గత 18 యేళ్ళ ఈ ప్రయాణంలో పరిష్కారాలు వెతికిన అనుభవంతో సమాజంలో వున్న సమస్యలను కూడా వెతికి పల్లెసృజన కుటుంబంలో వున్న ఇన్నోవేటర్ల ద్వారా పరిష్కారాలు చేయిస్తే సమాజానికి ఇంకా లాభం చేకూరు తుందని భావించాం. ఈ ప్రయత్నంలో మీ సమస్యలను మీవద్దనుండి సేకరిం చాలని నిర్ణయించుకున్నాం.

గ్రామాల్లో మీరెవరైనా వ్యక్తిగతంగా లేదా నలుగురికీ సంబంధించిన ఏదైనా సమస్యకు పరిష్కారం వుంటే బావుంటుంది అనుకుంటున్నారా? ఐతే అటువంటి సమస్యలను క్రింద ఇచ్చిన వాట్స్ యాప్ నంబర్లకి పంపగలరు. ఎన్ని సమస్యలైనా పంపవచ్చు. పరిష్కారాలను మా ఇన్నోవేటర్ల సహాయ సహకారాలతో వెతికే ప్రయత్నాలను, వాటి ప్రగతిని మీకు 'పల్లెసృజన' పత్రిక ద్వారా తెలియజేస్తూ వుంటాము.

చుట్టూ ఉన్న సమాజంలోని కష్టాలను గమనిం చండి. ఆ కష్టాలను సంపూర్తిగా అవగాహన చేసుకొని వాటి నివారణకై సమాజంలో చర్చలు జరపండి. సరియైన పరిష్కారాన్ని ఇన్నోవేట్ చెయ్యండి. అది ప్రజలకు అందు బాటులో ఉండేట్లుగా, అవసరానికి తగ్గట్లుగా, వైవిధ్యానికి వాతావరణానికి తోడు చేసేట్లుగా ఉండాలి. ఇలాంటి ఇన్నోవేషన్లు ప్రజలకు చేరిస్తే ఈ దేశం నిజమైన ఆత్మ నిర్భరత ను సాధిస్తుంది. మీకు ఎటువంటి సాంకేతిక పరమైన అవసరాలున్నా'పల్లెసజన' ను సంప్రదించ డానికి సంశయించకండి. సమస్య పరిష్కారానికి మీ ఆలోచనను తెలియజేసినా, అది కార్యరూపం దాల్చేలా చేద్దాం. – పల్లెసృజన. ●

వాట్స్ యాప్ నంబర్లు :

బ్రిగేడియర్ గణేశం, **9866 00 1678**, వీరరాఘవ రెడ్డి : **81257 99904 / 79890 38186**

# పల్లె జ్ఞానం

34301

**పశువులకు వివిధ రకాల మూలికా వైద్యాలు:**

సుఖ్‌పూర్, బాబ్రా తాలూక, అమరెల్లి జిల్లా, గుజరాత్‌కు చెందిన 'వన్‌రాజ్ భాయ్ ఛగన్‌భాయ్ జాండియా' సేంద్రియ వ్యవసాయం చేసే రైతు తోటి రైతులకు ఆయన చెప్పే మొదటి సూత్రం ఏమిటంటే "పంటకి అవసరమైన దానికన్నా ఎక్కువ నీరు గనుక ఇస్తే పంటలను నాశనం చేసే క్రిమి కీటకాలను ఆహ్వానించినట్లే" అంటాడు. ఆయన చెప్పినదాని ప్రకారం ఒకటి నుండి ఒకటిన్నర శాతం 'సాయిల్ ఆర్గానిక్ కార్బన్' ఉంటే చాలునంటాడు. ఉష్ణ వాతావరణంలో ఇది ఇంకా తగ్గవచ్చు. సహజ పద్ధతిలో క్రిమి కీటకాలను నిరోధించాలి అంటే మిశ్రమ పంటలే మంచి మర్గం అంటారాయన. ఎందుకంటే ఒక పంట ఇంకో పంటను రక్షిస్తూ ఉంటుంది.

ఆయన ఆవులని, ఎద్దులను పెంచుతూ ఉంటాడు. పశువులలో గర్భసంచి క్రిందికి జారినపుడు గడ్డి చామంతి పూలతో చికిత్స చేస్తాడు. ఈ సమయంలో రక్తస్రావం ఎక్కువగా జరుగుతుంటే 'ఇసాబ్‌గోల్', 'వేప', 'పంచదార'లతో చికిత్స చేస్తాడు. చూలుకొచ్చిన మొదటి వారంలో 250 గ్రా ఇసాబ్‌గోల్, 50 గ్రా. వేపాకు రసం, 250 గ్రా పంచదారలను కలిపి పశువుచేత తినిపిస్తాడు. అదేవిధంగా చూలు అయిన ప్రారంభ దశలో 100 గ్రా. కలబంద జుగ్గును తినిపిస్తే మంచి ఫలితం ఉంటుంది అంటాడాయన. పశువు ఎదకు వచ్చినపుడు వాటికి కోరిక పెరగడం కోసం రెండు జాజి కాయలను రొట్టెలో లేదా గడ్డి/దాణాలో కలిపి తినిపిస్తాడు.

పొదుగువాపు వ్యాధితో బాధ పడే పశువు పాలు ఇవ్వటానికి చాలా ఇబ్బంది పడుతుంది. బలవంతాన పాలు తీస్తే రక్తం కూడా వస్తుంది. ఈ పొదుగు వాపు తగ్గటానికి 50 గ్రా. నీలిమందును నీటిలో కలిపి పొదుగుకి రోజుకి రెండు సార్లు చొప్పున 3 రోజుల పాటు పూస్తే వాపు తగ్గుతుంది. పొదుగు వాపు వ్యాధి నివారణకు ఈయన మరొక వైద్య విధానాన్ని కూడా అవలంభిస్తాడు. కలబంద, కరివేపాకు, వెల్లుల్లి, పొడి సున్నం, పసుపు, నూనె వాడి ఈ వైద్యం చేస్తాడు. 250 గ్రా. కలబంద గుజ్జులో, 8-10 వెల్లుల్లి రెబ్బలు, గుప్పెడు కరివేపాకు కలిపి మెత్తగా నూరి, అందులో చిటికెడు పొడిసున్నం, రెండు చెంచాల పుసుపు, ఒక చచెంచాడు మంచినూనె కలిపి ఒక ముద్దగా తయారు చేసి, వేపాకు నీటిలో వేసి మరగబెట్టి, ఆ నీరు చల్లబడిన తరువాత పొదుగును ఈ నీటితో కడిగి, పైన తయారు చేసుకున్న మిశ్రమాన్ని రోజుకు మూడు సార్లు చొప్పున పశువు పొదుగుపై పూసినట్లయితే త్వరలో మంచి ఫలితం ఉంటుంది. ఈ పద్ధతి కేవలం పొదుగు వాపు వ్యాధికే కాక, పొదుగుకు సంబంధించిన ఏ వ్యాధికైనా పని చేస్తుంది.



పాలు పెరగటానికి తిప్పతీగ ఆకులను సన్నగా తరిగి, నల్ల నువ్వులతో కలిపి తినిపిస్తే మంచి ఫలితం ఉంటుంది.

ఎద్దులకు మెడపైన కాడి సరిగ్గా కట్టక పోవటం వల్ల మెడపైన గడ్డలు ఏర్పడుతాయి. అవి ఎద్దులను చాలా బాధిస్తాయి. ఒక్కోసారి అవి పగిలి రసి కారి, ఎద్దు ఎంతో ఇబ్బందికి గురవుతుంది. అటువంటి పరిస్థితుల్లో వనరాజ్ భాయ్ గోరు చిక్కుడు ఆకుల రసాన్ని రోజుకు మూడుసార్లు చొప్పున మూడు రోజులు పూసిన తర్వాత రెడు రోజుల పాటు తరచూ వెన్న లేదా నెయ్యితో మర్దనా చేసినట్లయితే పుండు త్వరగా మాని పశువుకు స్వస్థత చేకూరుతుంది.



పశువులకి జ్వరం వచ్చినపుడు ఉడకబెట్టిన వేపాకులను తినిపిస్తే జ్వరం త్వరగా తగ్గిపోతుంది. పశువులు పారుకోవటం జరిగినపుడు 50 గ్రా. టీ పొడిని రొట్టెలతో లేదా దాణాలో కలిపి తినిపిస్తే మూడు రోజుల్లో పారుకోవటం ఆగిపోతుంది.

34302

**మునగాకు మరియు జామ ఆకులతో సస్యరక్షణ (పంటలు)**



జగూ భాయ్ నాథూభాయ్ పటేల్, గంతియోల్ గ్రామం, ఇదార్ తాలూకా, సబర్‌కాంత జిల్ల, గుజరాత్‌కు చెందిన రైతు ఎక్కువగా గోధుమ మరియు కూరగాయలు పండిస్తూ ఉంటాడు. ఈ పంటల సస్యరక్షణకై ఆయన జీవామృతం, ఘన జీవామృతం, పుల్లని మజ్జిగ, ఆవు పిడకల బూడిద వాడుతూ ఉంటాడు. ఈ ఆవు పిడకల బూడిద చాలా మంచి క్రిమి సంహారక మందుగా పని చేస్తుంది. ఈయన మునగాకు, జామాకు, వేపాకు, జిల్లేడు ఆకులను ఒక్కోటి కిలో చొప్పున తీసుకొని 10 లీటర్ల నీటిలో వేసి నీరు సగం అయ్యే, తవరకు మరగబెట్టాలి. ద్రావకం చల్లారిన తర్వాత ఆ నీటిని వడగట్టి, 150 మి.లీ. ద్రావకంలో 15 లీటర్ల నీటిని కలిపి 15 రోజులకోసారి పంటపై పిచికారి చేస్తే పంటను ఏ చీడ పీడలు సోకవు. ఒకసారి తయారు చేసుకున్న ఈ ద్రావకం 8 నుండి 9 నెలల వరకు వాడుకోవచ్చు.

34303

### వ్యర్థాల నుండి బయో ఫర్టిలైజర్, పండ్లను తియ్యగా చేసే పద్ధతి

దిగ్విజయ్‌సింగ్ భూపేంద్రసింగ్ జడేజా, మోతీమౌ గ్రామం, రాజేశ్వరి ఫాం & నర్సరీ, మాడ్వి తాలూకా, కచ్ జిల్లా, రాజస్థాన్ కు చెందిన సృజనాత్మక రైతు వివిధ రకాల పళ్ళు, కూరగాయలను సేంద్రియ పద్ధతిలో పెంచే స్థానికంగా పేరొందిన రైతు. ఆయన తన తోటలోని మామిడి చెట్లకు బాగా పూత రావటానికి 50 లీటర్ల గో మూత్రము, 35 లీటర్ల 30 రోజులు మురగబెట్టిన మజ్జిగ, ఒక కిలో ఇంగువ, 5 కిలోల బెల్లము, వెయ్యి లీటర్ల డ్రమ్ములో కలుపుకొని, 3 రోజుల తర్వాత చెట్లపైన పిచికారి చేసినట్లయితే చీడ పీడలు తొలగి, కొత్త పూత వస్తుంది.

ఈయన తన పొలంలో పుచ్చకాయలు, కర్బూజాలు కూడా పండిస్తారు. ఈయన ఆ పంటలకి 400 గ్రా. జిల్లేడు పూలను 150 లీటర్ల నీటిలో నానబెట్టి, 15–20 రోజుల తర్వాత ఆ నీటిని వడగట్టి, పంటపైన పిచికారి చేసినట్లయితే పిందెలకి తగ్గ పొటాషియం సమకూరి పళ్లు పలుచని చర్మంతో తియ్యగా తయారై పండు పెద్దగా అయినా, పగిలి విచ్చుకోదు. ఈ పంటలు పుష్పించే దశలో 300 గ్రా. పాలు, 500 గ్రా. బెల్లము కలిపి పిచికారి చేసి 2 రోజుల తర్వాత 500 మి.లీ. చెరుకు రసంలో, 5 లీటర్ల నీటిని కలిపి పంటపై పిచికారి చేసిటన్లయితే దిగుబడి పెరగటమే కాకండా, పండ్లు తియ్యగా వస్తాయి.

అరటి గెలలు కోసిన తర్వాత మిగిలిన చెట్టుని చిన్నచిన్న ముక్కలుగా నరికిన తర్వాత నీటితో కలిపి, 10 రోజుల తర్వాత మిగిలిన అరటి చెట్లపై పిచికారి చేసినట్లయితే వాటిలో కాల్షియం శాతం పెరిగి పండ్ల వాసన, తియ్యదనం అధికమౌతాయి.

వర్షాకాలం రోజుల్లో సేంద్రియ ఎరువులను తయారు చెయ్యటానికి ఎండబెట్టిన వంటింటి వ్యర్థాలు, తాజా ఆవు పేడ, కోడి పెంట, చేపలు మరియు పీతల వ్యర్థాలు కలిపి ప్రతి మామిడి చెట్టుకు 10 కిలోల ఈ మిశ్రమాన్ని చెట్టు మొదలు వద్ద సంవత్సరానికి రెండుసార్లు చొప్పున వేసి, అదనంగా చలి కలంలో కొద్దిగా కోడిపెంటను చెట్టు మొదలు వద్ద వేసినట్లయితే పూత బాగా వచ్చి, దిగుబడి పెరుగుతుంది.

భూమిలోని సేంద్రియ కార్బన్ ని పెచటం కోసం ద్రవ రూపంలో బయో ఫర్టిలైజర్‌ను వాడతూ ఉంటాడు దిగ్విజయ్ సింగ్. దీనికై అతను 5 వేల లీటర్ల ట్యాంకులో 150 కిలోల ఆవు పేడ, 20 కిలోల వంటింటి వ్యర్థాలు, 2 కిలోల కుళ్ళిన పండ్లు, 5 లీటర్ల బియ్యం కడిగిన నీళ్లు, 40 కిలోల బియ్యపు పిండి మరికొన్ని బ్యాక్టీరియల్ ద్రావకాలు కలిపి 54 రోజుల తర్వాత ద్రావక ఎరువు తయారవుతుంది. ఈ ద్రావక ఎరవును వడకట్టి, ఎకరానికి 10 లీటర్ల చొప్పున డ్రిప్ ద్వారా లేదా పిచికారి ద్వారా కాని పంటకు అందించినట్లయితే భూమిలో సేంద్రియ కార్బన్ పెరిగి, వేర్లు బాగా భూమిలోకి చొచ్చుకొని పోయి, మంచి భూసారాన్ని గ్రహించి, అధిక ఆరోగ్యకరమైన దిగుబడిని ఇస్తుంది.

తారమ పురుగు (త్రిప్స్) లను అరికట్టడానికి భూపేందర్ సింగ్ జడేజా తనదైన శైలిలో ఒక సేంద్రియ చిట్కాను వాడుతూ ఉంటాడు. 80 కిలోల వేప ఆకులను 50 లీటర్ల నీటిలో 8 నుండి 10 రోజుల పాటు మరగబెట్టి, ఈ ద్రావకాన్ని వడకట్టి, 5 లీటర్ల ఈ ద్రావకంలో 50 లీటర్ల నీటిని కలిపి పంటలపై పిచికారి చేస్తే తామర పురుగును సమర్థవంతంగా అరికట్టవచ్చు.



'హనీబీ నెట్‌వర్క్', 'పల్లెసృజన' ల ద్వారా వెలుగులోకి వచ్చిన

## 'పద్మశ్రీ' పురస్కారం అందుకున్న సామాన్యులు

## Padmashri Awards

స్వేచ్ఛానువాదం : జమ్మలమడక శశిమోహన్

# 25 కిలోల కాలిఫ్లవర్ పండించి 'పద్మశ్రీ' అందిపుచ్చుకున్న సామాన్య రైతు "జగదీష్ ప్రసాద్ పారిఖ్"

- జమ్మలమడక శశిమోహన్



హనీబీ వారి 'సృష్టి సమ్మాన్' పురస్కారం - 2000



పద్మశ్రీ పురస్కారం - 2019

రాజస్థాన్ రాష్ట్రంలోని శిఖర్ జిల్లాలోని ఒక కుగ్రామానికి చెందిన సామాన్య రైతు కుటుంబంలో జన్మించారు "జగదీష్ ప్రసాద్ పారిఖ్". చిన్నప్పటి నుంచి కూడా వ్యవసాయం మీద మక్కువ పెంచుకున్న పారిఖ్ చదువు అయింది అనిపించి, వెంటనే స్వగ్రామం లోని తన తండ్రికి వ్యవసాయం లో సాయం చేయాలని స్థిరపడి పోయాడు. ముందునుంచే ఇష్టం ఉండటంతో తన తండ్రికి వ్యవసాయం లోని అన్ని విభాగాలలో సహాయం చేయుటవే కాకుండా, తాను స్వయంగా వ్యవసాయ పరిజ్ఞానాన్ని ఆకళింపు చేసుకున్నాడు.

కొన్నాళ్ళు తండ్రికి వ్యవసాయంలో సాయం చేసిన తర్వాత అతను తెలుసుకున్నది ఏమిటంటే, తన తండ్రి తాతలు చేసే వ్యవసాయ పద్ధతులు ప్రస్తుత కాలానికి పనికి రావు. వారు ఇంకా పాత పద్ధతిలోనే, పాత పంటలనే పండిస్తూ ఉండటంతో భూసారంతో పాటు, వ్యవసాయ దిగుబడి కూడా తగ్గుతూ వస్తోంది. ఒక పరిస్థితిలో కేవలం తమ కుటుంబ అవసరానికి తగ్గ ఆదాయాన్ని ఆర్జించడమే కష్టతరమైన పరిస్థితి ఏర్పడింది. అప్పుడు పారిఖ్ నిర్ణయించుకున్నాడు - తాను వ్యవసాయ పద్ధతి మార్చాలి, భూసారాన్ని పెంచాలి, దిగుబడిని పెంచి వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకోవాలి అని.

పరిస్థితి పూర్తిగా విశ్లేషించుకొని పెద్దవాళ్ళు కాదంటున్నా, వాళ్ళని ఒప్పించి, చిన్న ప్రమాణంలో కొత్త ప్రయోగాలు చేయటం ప్రారంభించారు. కొత్త కొత్త పంటలు వేయటం ప్రారంభించాడు. భూసారాన్ని పెంచటానికి క్రమంగా రసాయనాలు మానేసి, సేంద్రియ వ్యవసాయం ప్రారంభించాడు. విత్తనాలు, ఎరువులు, క్రిమి సంహారక మందులకై బయటి సహాయం లేకుండా, స్వావలంబన సాధించటం ప్రారంభించాడు. క్రమంగా ఒక అడుగు ముందుకు వేసి, భూసార పరీక్షలు చేసి, తన పొలంలో ఏ పంటలు వేస్తే లాభసాటిగా ఉంటుందో తెలుసుకొని కాయగూరలు ఎక్కువగా వెయ్యటం ప్రారంభించాడు. తన పొలం ప్రత్యేకించి కాలిఫ్లవర్ పండించడానికి చాలా అనువుగా ఉంటుందని తెలుసుకొని దానిపై తన దృష్టిని సారించాడు.



ఎవరు ఎంతగా విమర్శించినా వినకుండా తన కాలీఫ్లవర్ పంటకి ఎదురయ్యే సమస్యలను తానే ప్రత్యేకమైన ప్రయోగాలు చేసి, పరిష్కారాలు కనుగొన్నాడు. ఇది ఒక్క రోజులో జరిగింది కాదు. రోజూ కొన్ని గంటల కాలం..... ఇలా కొన్ని నెలలు, సంవత్సరాలు శ్రమించి, తెల్లగా, ఒత్తుగా, బరువుగా, రుచిగా ఉండే కాలిఫ్లవర్ రకాన్ని రూపొందించాడు. ఇది సాధించిన తర్వాత ఉత్పత్తిని కూడా పెంచే ప్రయోగాలు చేసి, ఎకరాకు ఎవ్వరూ సాధించలేనంత ఉత్పత్తిని సాధించాడు.

అతను పండించిన కాలిఫ్లవర్ సరాసరి 15 నుండి 20 కిలోల వరకు తూగుతుంది. ఒకసారి అతను 25.5 కిలోల బరువు తూగిన కాలిఫ్లవర్ పండించి, ప్రపంచ రికార్డును స్వంతం చేసుకున్నాడు. దానితో పారిఖ్ పేరు ప్రఖ్యాతులు ప్రపంచం నలుమూలలా వ్యాపించింది. అందరూ అతన్ని 'కాలిఫ్లవర్ మ్యాన్' అని పిలవటం ప్రారంభించారు.

ఆ ప్రాంతంలోనే కాదు, చుట్టు ప్రక్కల జిల్లాలు, రాష్ట్రాలలో కూడా ఎవరైనా కాలిఫ్లవర్ పండించాలి అనుకున్న వారు జగదీష్ ప్రసాద్ పారిఖ్ వద్దకు వచ్చి ఆయన సలహాలు, సూచనలను పాటించి లబ్ది పొందారు, పొందుతున్నారు. ఒకవిధంగా చెప్పాలంటే దేశం మొత్తంమీద కాలిఫ్లవర్ పంటపై అతనిదే తుది అభిప్రాయం అన్నంతగా పేరు సంపాదించుకున్నాడు.

తాను రూపొందించిన కాలిఫ్లవర్ రకానికి ఆయన 'అజీత్‌గర్'





అని నామకరణం చేశాడు. కూరగాయల పంటలలో ప్రత్యేకించి కాలీఫ్లవర్ పంటలో బయటినుంచి ఎటువంటి విత్తనాలు, ఎరువులు, మందులు కొనవలసిన అవసరం లేకుండా వ్యవసాయంలో స్వయం ప్రతిపత్తి సాధించడంలో ఇతను ఆద్యుడు అని పేరు తెచ్చుకున్నాడు.

వేష భాషలలో కూడా అతి సామాన్యంగా కనిపించే ఈయన అనేక జాతీయ, అంతర్జాతీయ వ్యవసాయ సమావేశాలు, సమూహాలు, విశ్వ విద్యాలయాలలో ఉపన్యాసకునిగా, అతిథిగా అనేకసార్లు పాల్గొన్నాడు. ప్రపంచం లోనే అత్యంత బరువైన కాలిఫ్లవర్ పండించి నందుకు గాను ఈయన పేరు లిమ్కా బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డులో నమోదు చేయబడింది. చీడ పీడలను తట్టుకొని, మంచి ఉత్పత్తినిచ్చే విత్తనాలు తయారు చేసినందుకు గాను ఈయన ఐపిఆర్ (ఇంటలెక్చువల్ ప్రాపర్టీ రైట్స్) సంపాదించుకున్నాడు. ఈయన అవలంభించే వ్యవసాయ పద్ధతులు తనకోసమే అని ఉంచుకోకుండా, చుట్టు ప్రక్కల గ్రామాలు, రాజస్థాన్ రాష్ట్రం, ఇతర ప్రక్క రాష్ట్రాల రైతులకు ఉచితంగా పంచుతూ వారి అభ్యున్నతికి పాటుపడుతూ ఉన్నారు. తాను తెలుసుకున్నది తనతోనే అంతమై పోకూడదని, దేశాభ్యుదయ కార్యక్రమంలో భాగం కావాలని తన కోరిక అంటాడాయన. తన పద్ధతిలో రైతు వర్గానికి మేలు చేసేవే కాక, ప్రకృతిని, పర్యావరణాన్ని కూడా మేలు చేస్తాయని చెపుతూ ఈ తన పద్ధతిని దేశంలోని అందరు రైతులు ఆచరించేలా చేయాలన్నదే తన జీవిత ధ్యేయం అని చెప్తాడు పారేఖర్.

కేవలం కాలిఫ్లవర్ రైతులకే కాక, మొత్తం కాయగూరల వ్యవసాయ దారులందరికీ, పర్యావరణానికి మరియు ప్రకృతికి మేలు చేసిన ఈయనకి 2000 సం.లో 'హనీబీ నెట్‌వర్క్' వారు "సృష్టి సమ్మాన్" పురస్కారంతో సత్కరించగా, 2019వ సంవత్సరంలో భారత ప్రభుత్వం 'పద్మశ్రీ' పురస్కారంతో సత్కరించింది.

'పద్మశ్రీ' లాంటి జాతీయ పురస్కారాలు కేవలం పేరు ప్రఖ్యాతులు ఉన్నవారికే వస్తాయన్న సాధారణ ఆలోచనను వమ్ము చేసి, ఎవరైనా సరే, ఎంత సామాన్యుడైనా సరే తన తోటి ప్రజలకి, సమాజానికి, ప్రపంచానికి పనికి వచ్చే, మేలు చేసే పనులు చేసినట్లయితే తప్పకుండా గుర్తింపు లభిస్తుందని నిరూపించిన 'జగదీష్ ప్రసాద్ పారేఖ్' కు "పల్లెసృజన" అభినందనలు తెలియజేస్తోంది. ●

# ఎన్.ఐ.ఎఫ్. వారి ఫెస్టివల్ ఆఫ్ ఇన్నోవేషన్ & ఎంటర్‌ప్రెన్యూయర్‌షిప్ (ఫైన్ – 2023) పురస్కారాలు




స్వేచ్ఛానువాదం : జమ్మలమడక శశిమోహన్

ఎన్.ఐ.ఎఫ్. వారి జాతీయ ద్వైవార్షిక పునాది స్థాయి ఇన్నోవేషన్లు మరియు సాంప్రదాయ జ్ఞాన పోటీలలో విజేతలకు భారత రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపతి ముర్ము, న్యూ ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఏప్రిల్ **10** నుండి **13, 2023** వరకు రాష్ట్రపతి భవన్ లోనే జరిగిన "ఫెస్టివల్ ఆఫ్ ఇన్నోవేషన్ & ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ (ఫైన్ – **2023**)" ప్రదర్శన నిర్వహించడం జరిగింది. అందులో బహుమతులు పొందిన అనేక మంది ఇన్నోవేటర్లు, విద్యార్థులు పాల్గొన్నారు. బహుమతులు పొందిన కొందరి వివరాలను ఈ క్రింద పొందుపరుస్తున్నాము.

## పుట్టగొడుగుల సాగుకై వరిగడ్డిని కత్తిరించే యంత్రం

**ప్రోత్సాహక బహుమతి**



**అజయ్ కుమార్ పృష్టి** (54 సం.)
థెన్‌కనల్, ఒడిస్సా.

ఒడిస్సాకు చెందిన 54 సంవత్సరాల అజయ్ పృష్టి తన వ్యవసాయ కార్యకలాపాల్లో భాగంగా పుట్టగొడుగులు పెంచుతుంటాడు. తన పొలంలో జాతీయ హార్టికల్చర్ మిషన్ ద్వారా అందజేసే స్కీముల సహాయంతో పలు రకాల పుట్టగొడుగులు పెంచటం ప్రారంభించాడు. ఈయన నివసించే ధన్‌కెనల్ గ్రామం ఒడిస్సా రాష్ట్రంలోని రెండవ అతి పెద్ద పుట్టగొడుగులు పెంచే ప్రదేశం. పుట్టగొడుగుల సాగులో వీటిని పెంచటానికి తయారు చేసే బెడ్లు రూపొందించే పద్ధతి పై పుట్టగొడుగుల రంగు, రుచి, వాసన, పౌష్టికత ఆధారపడి ఉంటుంది. అప్పుడే కోసిన వరిగడ్డి బెడ్లుగా వేస్తే మంచి ఫలితాలు వస్తాయి. కానీ, ఈ గడ్డిని కత్తిరించి పరచడం అన్నది చాలా ఖర్చు, శ్రమ, సమయం లతో కూడిన సమస్య. అజయ్ కుమార్ ఈ సమస్యకు పరిష్కారంగా గడ్డిని కత్తిరించే ఒక యంత్రాన్ని రూపొందించాడు. దీనిని ఉపయోగించి 1 x 0.75 మీటర్ల కొలతలతో వరిగడ్డిని కత్తిరించి బెడ్లుగా ఏర్పాటు చేస్తాడు. 0.5 హెచ్.పి. సామర్థ్యం గల మోటారు సహాయంతో తిరిగే రెండు రోటర్



బ్లేడ్ ల ద్వారా గడ్డిని యంత్రంలోకి పంపుతాడు. అది కావలసిన సైజుకు గడ్డిని కత్తిరిస్తుంది. ఈ విధంగా గంటకి 1,500 కట్టలను తయారు చేసుకోవచ్చు. ఈ విధంగా వరిగడ్డిని కత్తిరించే ఖర్చు, సమయ తగ్గడమే కాకుండా, పుట్టగొడుగుల ఉత్పత్తి అయ్యే ఖర్చు కిలోకు 4 రూపాయల వరకు తగ్గుతుంది. పుట్టగొడుగుల సాగులో వరిగడ్డి కత్తిరించడం లాంటి మొరటు పనులు సాధారణంగా పురుషులే చేస్తారు. కానీ ఈ యంత్రం తయారైన తర్వాత మహిళలు కూడా పుట్టగొడుగుల పెంపకంలో ఈ పనులను సులభంగా చేయవచ్చు.

ఈయన రైతులకి రసాయన ఎరువుల వాడకం తగ్గించమని చెబుతూ, భారీ యంత్రాల వినియోగం తగ్గించి, సాధారణ, సులభమైన తక్కువ ఖర్చుతో కూడిన యంత్రాలను వ్యవసాయంలో ఉపయోగించమని ప్రోత్సహిస్తూ ఉంటాడు. ఈయన గత 33 నం.రాలుగా ఈ సిద్ధాంతాన్నే నమ్ముతూ తోటి రైతులకి ఈ పద్ధతులనే వాడమని చెబుతూ, వాడే పద్ధతులను కూడా నేర్పిస్తూ ఉంటాడు. ఈయన ఇంకా వనాలు పెచటం, బిందు సేద్యం, సమీకృత క్రిమి సంహారక యాజమాన్యం, సాంప్రదాయ విత్తనాల పరిరక్షణ మొదలైనవి తాను ఆచరిస్తూ, ఇతరులకు సూచినస్తూ ఉంటాడు. ఈయన వ్యవసాయంలో యాంత్రీకరణ, వ్యాపార దృక్పథం, వ్యవసాయదారులకు లాభం ఉన్నంత వరకే చెయ్యాలి అంటాడు. ఈయనకి వ్యవసాయంలో ఈ వ్యవసాయ విద్య వితరణలో ఎమ్మెస్సీ, ఫారెస్ట్రీ చదువుతున్న ఈయన కుమారుడు చేదోడు వాదోడుగా ఉంటున్నాడు.

పుట్టగొడుగుల సాగుకై వరిగడ్డిని కత్తిరించే యంత్రం తయారు చేసినందుకు గాను ఎన్ఐఎఫ్ వారు అజయ్ కుమార్ పృష్టి ని ప్రోత్సాహక బహుమతితో సత్కరించటం జరిగింది.



## పొలం దున్నేందుకు మరియు చదును చేసేందుకు ఒకే పరికరం

**ప్రోత్సాహక బహుమతి**

**రజనీకాంత్ రఘుభాయ్ ధేడి** (40 సం.)

మోర్బి, గుజరాత్



గుజరాత్ కు చెందిన రజనీకాంత్, వ్యవసాయ కుటుంబానికి చెందిన వాడు. ఈయన వ్యవసాయంతో పాటు గత పది సంవత్సరాల నుంచి వ్యవసాయ పనిముట్లను కూడా చేసి విక్రయిస్తూ ఉంటాడు. దీనికై అతనికి ఒక స్వంత వర్క్‌షాప్ ఉంది. పొలాన్ని దున్నటానికి, చదును చేయటానికి ప్రతిసారి వేరు వేరు పనిముట్లను ట్రాక్టరుకు బిగించాల్సిన అవసరం లేకుండా రెండు పనులూ చేసేలా ఒక పరికరాన్ని ఈయన రూపొందించాడు. దీని వాడకం వలన రైతుకి సమయం, డబ్బు ఆదా అవుతుంది అంటారు రజనీకాంత్. ఎందుకంటే ఇది సులభంగా బిగించవచ్చు, రెండు పనులకు వేరు వేరు పరికరాలు కొనవలసిన అవసరం లేదు కనుక డబ్బు కూడా ఆదా అవుతుంది. పైగా ఇంధనం కూడా ఆదా అవుతుంది. ఈ పరికం ద్వారా గంటకి ఒకటిన్నర ఎకరాల వరకు సులభంగా దున్నవచ్చు, చదును చేయటానికి రెండు గంటల సమయం పడుతుంది.

తన స్వంత పొలంలోను, పరిసర ప్రాంతలో వ్యవసాయ దారులు వడే ఇబ్బందులను తొలగించటానికి ఈ పరికరం కనుగొన్నానని, దృఢంగా ఉండి, బాగా పని చేస్తుంది కనుక దీనికి "హాథి" ని నామకరణం చేశాను అంటాడు రజనీకాంత్. ఎన్.ఐ.ఎఫ్ వారి సహకారంతో దీనిని 15 రోజుల్లో తయారు చేశానని, కొద్దిపాటి మార్పులు చేసి, ఒక్కో పరికరాన్ని రూ. 35 వేలకు అమ్మాలన్న ఆలోచన ఉందని అంటాడు రజనీకాంత్.

రైతులకు అనువైన, దున్నే మరియు చదును చేసే ట్రాక్టర్ అనుసంధాన పరికరం తయారు చేసినందుకు గాను ఎన్ఐఎఫ్ వారు రజనీకాంత్ రఘుభాయ్ దేడి ని ప్రోత్సాహక బహుమతితో సత్కరించటం జరిగింది.

## బోదెలు చేసే ట్రాక్టరు అనుసంధాన పరికరం

**ప్రోత్సాహక బహుమతి**

**దినేష్ చౌదరి** (42 సం.)

దుర్గ్, ఛత్తీస్‌ఘడ్.



ఛత్తీస్‌ఘడ్ లోని దుర్గ్ ప్రాంతానికి చెందిన 42 సంవత్సరాల దినేష్ చౌదరి పొలంలో వివిధ పంటల కొరకు బోదెలు మరియు కాలువలు తయారు చేసేందుకు ఒక ట్రాక్టర్ అనుసంధాన పరికరం తయారు చేశారు. ఇది అరటి మరియు బొప్పాయి లాంటి పంటలకు చాలా ఉపయోగకరంగా ఉంటుంది. ఇందులో కొయ్యులు దున్నిన తర్వాత ఆ మట్టి తిరుగుతూ ఉండేలా ఏర్పాటు చేయబడ్డ బ్లేడ్ల వైపుకు తోస్తుంది. అవి ఆ మట్టిని బోదెలాగా తయారు చేస్తాయి. ఈ పరికరం స్థిరంగా పనిచేయటానికి అనువుగా వెనకవైపున రెండు చక్రాలు ఉపయోగ పడతాయి. త్రవ్వుతున్నపుడు చెట్టు మొదళ్ళ వద్దకు మట్టిని తోయటం ద్వారా బోదెలు తయారవుతాయి. ఈ పరికరాన్ని 20 నుండి 25 హార్స్‌పవర్‌ల సామర్థ్య



గల ట్రాక్టరుతో అనుసంధానం చేసుకోవాల్సి ఉంటుంది. ఈ పరికరంతో ఒక గంటలో అర ఎకరానికి పైగా  పని చేసుకోవచ్చు. రెండు లీటర్లకు మించి ఇంధనం ఖర్చు ఉండదు.

వ్యవసాయ కుటుంబానికి చెందిన వాడైనా అదనపు ఆర్జన కోసం రెండేళ్ళ ప్రత్యేక శిక్షణ తీసుకుని వెల్డర్‌గా మారాడు దినేష్ చౌదరి. తన వర్క్‌షాప్‌లో రైతులకు పనికి వచ్చే అనేక పనిముట్లు చేస్తున్నపుడు ఒక రైతు తన అరటి చెట్లకు బోదెలు చేయటానికి ఒక ప్రత్యేకమైన పరికరం కనిపెట్టమని అడిగినపుడు ఈ పరికరం తయారు చేసి ఇచ్చానని అంటాడు దినేష్. ఇక్కడి నేలలు చాలా గట్టిగా ఉండటం వలన ఈ యంత్రానికి మార్పు చేర్పులు చేయటానికి తగినంత ఆర్థిక స్థోమత లేని కారణంగా ఇంకా ఎక్కువ పరికరాలను చెయ్యలేక పోయానని, త్వరలోనే ఈ దీనికి అవసరమైన మార్పులు చేసి, త్వరలో మార్కెట్లో ప్రవేశ పెట్టాలన్న ఆలోచనలో ఉన్నాడు దినేష్.

రైతులకు బోదెలు చేసేందుకు అనువైన పరికరం తయారు చేసినందుకు గాను ఎన్ఐఎఫ్ వారు దినేష్ చౌదరి ని ప్రోత్సాహక బహుమతితో సత్కరించటం జరిగింది.

## రబ్బరు చెట్ల బంకను సేకరించే కప్పులు పెట్టే హ్యాంగర్

ప్రోత్సాహక బహుమతి

**జి.ఎస్. మోహన కుమార్** (55 సం.)

కొళ్ళాం, కేరళ



కేరళ రాష్ట్రం లోని కోళ్ళాం ప్రాంతానికి చెందిన 55 సం.ల మోహన కుమార్ రబ్బరు తోటల్లో రబ్బరు చెట్ల నుండి కారే బంకను సేకరించడానికి ఏర్పాటు చేసే కప్పులను ఉంచే వైరు తొట్టెలు తయారు చేశాడు. సాధారణంగా రబ్బరు చెట్ల నుండి వచ్చే బంకను సేకరించడానికి పెట్టే కప్పులను ఉంచే వైరు తొట్టెలను చేతులతో వైరు చుట్టి తయారు చేస్తారు ఇవి ఒకే పరిమాణంలో లేకుండా, వంకర టింకరగా ఉండి, తరచూ నిండిపోయిన కప్పు నుండి బంక క్రిందకు కారిపోయే అవకాశం ఉంటుంది. దీనిని గమనించిన మోహన్ కుమార్ ఆ వైరు తొట్టెలను ఒకే సైజులో ధృఢంగా, క్రమ పద్ధతిలో తయారు చేయడానికి ఒక యంత్రాన్ని రూపొందించాడు. దీనిని సిహెచ్ఎం అనగా కప్ హ్యాంగింగ్ మిషన్.



ఇదొక హార్స్‌పవర్ మోటార్‌తో పని చేస్తుంది. దీని సహాయంతో ధృఢంగా ఉండేలా ఒకే సైజులో కప్పులు ఉంచే హ్యాంగర్లను తయారు చేసుకోవచ్చు.

ఒకసారి యంత్రాన్ని ఆన్ చేస్తే అది ఆటోమేటిగ్గా హ్యాంగర్లను తయారు చేస్తునే ఉంటుంది. చేతితో ఏ విధమైన సవరింపులు చేయవలసిన అవసరం లేదు. ఈ యంత్రం గంటకు 11 నుండి 12 వందల హ్యాంగర్లను తయారు చేస్తుంది.

మోహన్ కుమార్ చాలా సాంకేతిక నైపుణ్యం గల వ్యక్తి. తాను తయారు చేసిన యంత్రంలోని చాలా భాగాలను తానే స్వంతంగ తయారు చేసుకున్నాడు. రెండు రకాల యంత్రాలను తయారు చేశాడు. ఒకటి 3 మి.మీ. ఇనుప వైరును కూడా సునాయాసంగా వంచి బుట్టలు తయారు చేస్తుంది. దీని ఖరీదు రూ. 4.8 లక్షలు. రెండవది అన్ని రకాల వైర్లను అవి ధృఢమైనవైనా, మెత్తనైనవైనా సరే ఆ వైర్లను వాడి బుట్టలను తయారు చేస్తుంది. ఈ యంత్రాలను ఆయన తన పరిసర రాష్ట్రాల్లోనే కాక, అస్సాం, త్రిపుర లాంటి సుదూర ప్రాంతాలకే కాక, మలేషియా, కెమరోన్ లాంటి దేశాలకు కూడా ఈ యంత్రాలను ఎగుమతి చేస్తున్నాడు.

రబ్బరు తోటల పెంపకం దారులకు అవసరమైన ఈ బుట్టలు చేసే యంత్రం తయారు చేసినందుకు గాను ఎన్ఐఎఫ్ వారు మోహన్ కుమార్ ని ప్రోత్సాహక బహుమతితో సత్కరించటం జరిగింది. ●

(వచ్చే సంచికలో మరికొన్ని బహుమతులు పొందిన ఇన్నోవేషన్‌ల వివరాలు)

### మీ చిట్కాలను 'పల్లెసృజన'కు తెలియజేయండి

ఉభయ తెలుగు రాష్ట్రాల్లో కూడా ఇటీవల సేంద్రియ వ్యవ సాయం బాగా అభివృద్ధి చెందుతోంది. ఈ విధానంలో మీరు కూడా ఏవైనా వినూత్న పద్ధతులను పాటించి, మీ పంటలను రక్షించుకున్న విధానం, మీ పశువులకు చేసిన వైద్య వివరాలను 'పల్లెసృజన'తో పంచుకోండి. వాటిని మన పత్రికలో ప్రచురిస్తాము. వాటిని ఇతర రైతులు కూడా ఆచరించి, తాము కూడా లాభం పొందుతారు. ఈ విధంగా మీరు అందించిన చిట్కాలు సమాజానికి ఎంతో ఉపయోగ పడటంతో పాటు, వారికి ఆర్థికంగా మానసికంగా లాభాలను చేకూరుస్తాయి. -ఎడిటర్

# ఆయుర్వేద జ్ఞాన మథనం

## ఆహార పదార్థాల్లో ఆరోగ్యం



ఉమా మహేశ్వర రావు

మనం తినే ఆహారంలో మన ఆరోగ్యానికి ఏ కూర యేవిధంగా పని చేస్తుంది తెలుసుకోవటం మంచిది. ఆ విషయాలు తెలియక పోవటం వల్ల కూడా ఆహారం వల్ల కొన్ని జబ్బులకు గురవుతూ ఉంటాము. ఈ విషయం తెలియక ఒక్కోసారి ఒకే రకం ఆహార పదార్థం ప్రతిరోజూ తింటూ ఉండటం వల్ల ఇలాంటి సమస్యలు ఏర్పడే అవకాశముంది. ముఖ్యంగా కొన్ని రకాల కూరగయలు, ఆకు కూరల రసాల వల్ల మన ఆరోగ్యానికి ఏవి ఎలా పని చేస్తాయో తెలుసుకోవటం మంచిది.

అజీర్తి వ్యాధి ఉన్నవారు తిన్నది అరగక, తిన్నాక పుల్లటి తేపులతో చాలా ఇబ్బందికి గురవుతూ ఉంటారు. అటువంటి వారు తోట కూర మరియు క్యారెట్ లను రసం చేసుకుని ఒక అరకప్పు రసాన్ని రోజూ ఉదయం పూట కొద్ది రోజుల పాటు తీసుకున్నట్లయితే అజీర్తి సమస్య మీ నుండి దూరం అవుతుంది.

అలాగే అధిక రక్త పోటు (హై బీపీ) ఉన్న వాళ్ళు కూడా పైన చెప్పిన తోట కూర, క్యారెట్ లేదా బీట్‌రూట్ రసాన్ని రోజూ ఉదయం తీసుకుంటే రక్తపోటు నియంత్రణలో ఉంటుంది.

నిద్రలేమితో బాధ పడేవారు, సరిగ్గా నిద్ర పట్టకుండా ఉన్న వాళ్ళు రాత్రి పూట తోట కూర రసాన్ని అప్పుడప్పుడూ త్రాగుతూ ఉన్నట్లయితే సుఖంగా నిద్రపోవచ్చు.

మూత్రపిండాల సమస్య ఉన్న వారికి అధికంగా మూత్ర విసర్జన, మూత్రం చుక్క చుక్కగా రావటం వల్ల బాధపడుతూ ఉంటారు. అటువంటి వారు క్యారెట్ లేదా బీట్ రూట్ లను రసం చేసుకుని తీసుకుంటూ ఉంటే సమస్య నుండి ఉపశమనం పొందుతారు.

కాలేయం (లివర్) సమస్యలు ఉన్నవారు క్యారెట్, బీట్ రూట్, దోసకాయ రసాలను రోజుకు ఒకటి చొప్పున తీసుకుంటూ ఉన్నట్లయితే లివర్‌కు సంబంధించిన జబ్బుల నుండి ఉపశమనం పొందవచ్చు.

ఊబకాయం ఉన్నవారు తమ బరువును తగ్గించుకుని ఆరోగ్యంగా, నాజూకుగా తయారవ్వడం కోసం తోటకూర, క్యారెట్, క్యాబేజీ, దోసకాయ రసాలను రోజుకు ఒక రకం ఒక కప్పు తీసుకుంటూ ఉన్నట్లయితే 40 రోజులకే 7 నుండి 8 కిలోల వరకు బరువు తప్పక తగ్గుతారు.

గుండెలోని సిరలు, ధమనులలో రక్తం శుద్ధి జరగటానికి తోటకూర, బీట్‌రూట్ రసాలు బాగా పని చేస్తాయి.

దీర్ఘకాలంగా పొడిదగ్గుతో బాధ పడుతూ ఎప్పుడూ దగ్గుతూ ఉంటారు. అటువంటి వారు పచ్చి బంగాళా దుంప మరియు బీట్‌రూట్ రసాలను రోజుకు ఒకటి చొప్పున తీసుకుంటూ ఉన్నట్లయితే దీర్ఘకాల పొడిదగ్గు నుండి ఉపశమనం పొందవచ్చు.

కొంతమంది కడుపులో అల్సర్‌తో బాధ పడుతూ ఉంటారు. వీరు ఏది తిన్నా కడుపులో మంటగా ఉందని బాధ పడుతూ ఉంటారు. కారం అస్సలు తినలేని పరిస్థితి వారికుంటుంది. అటువంటి వారు క్యాబేజీ లేదా క్యారట్ రసాలను రోజుకొకసారి చొప్పున ఉదయం పూట తీసుకుంటూ ఉన్నట్లయితే అల్సర్‌లు నయమౌతాయి.

కొంతమందికి ముక్కులు డిబ్బీ వేసుకు పోయి, ముక్కుతో గాలి పీల్చుకోలేక, నోటితోనే గాలి తీసుకుంటూ, వదులుతూ ఉంటారు. అటువంటి సమయంలో నోరు కూడా ఎండుకు పోతూ ఉంటుంది. ఇటువంటి సమయాల్లో చాలా ఇబ్బందికరంగా ఉంటుంది. కొందరికైతే అసలు చనిపోతామనే భయం కూడా కలుగుతుంటుంది. కొందరికి గలిగలు (ట్యాన్సిల్స్) అవుతూ ఉంటాయి. అటువంటి వారు తమోటా లను రసం పిండి వడకట్టి తాగితే ఈ సమస్య నుండి తొందరగా ఉపశమనం పొందుతారు. బీట్‌రూట్ ను రసం చేసుకుని తీసుకున్నా కూడా మంచి ఫలితమే ఉంటుంది.

రక్త హీనత – అంటే రక్తం తక్కువగా ఉన్నవారు చాలా నీరసంగా ఏ పని చెయ్యలేనంతగా అలసిపోతూ ఉంటారు. అటువంటి వారు క్యారెట్, బీట్‌రూట్, దానిమ్మకాయ రసాలను తయారు చేసుకుని, ఒక కప్పులో మూడింటిని కొద్ది కొద్దిగా వేసి కలుపుకుని త్రాగుతూ ఉన్నట్లయితే రక్తవృద్ధి బాగా జరుగుతుంది.

కొంతమంది ఉబ్బసం పట్టిందని, రొమ్ము జలుబు పట్టిందని బాధ పడుతూ ఉంటారు. అటువంటి వారు ముల్లంగి రసం, నిమ్మ రసం తయారు చేసుకుని, అర కప్పు ముల్లంగి రసంలో ఒకటి రెండు చెంచాల నిమ్మరసం కలువుకుని తాగుతూ ఉన్నట్లయితే ఉబ్బసం, రొమ్ము జలుబుల నుండి విముక్తి పొందవచ్చు.

కొంతమంది శరీరంపైన గాయాలు, పుండ్లు, ఉబ్బులు, వాపులు, ఊరకే కాళ్ళు వాస్తున్నాయనీ బాధ పడుతూ ఉంటారు. అటువంటి వారు ఒకరోజు తోటకూర రసం, ఒక రోజు క్యారెట్ రసం ఇలా మార్చి మార్చి తీసుకుంటూ ఉన్నట్లయితే ఊపిరి తిత్తులకు సంబంధించిన సమస్య కూడా తొలగిపోవటంతో పాటు, శరీరంపైన వచ్చే ఉబ్బులు, వాపులు అన్నీ తగ్గిపోతాయి.

కొంత మంది మలబద్ధకం వ్యాధితో బాధ పడుతూ ఉంటారు. ఎన్ని మందులు తిన్నా విరోచనాలు ఆగటం లేదు, సాఫీగా రావటం లేదు అని బాధ పడుతూ ఉంటారు. అటువంటి వారు రాత్రిపూట క్యాబేజీ, తోటకూర, పాలకూర ఈ మూడింటిలో ఏదో ఒక రసాన్ని తయారు చేసుకుని, అందులో ఒకటి రెండు చెంచాల నిమ్మరసం కలుపుకుని త్రాగినట్లయితే మలబద్ధకం నుండి విముక్తి పొందుతారు.

ఇక మధుమేహం ప్రస్తుతం సర్వజనులను పీడిస్తున్న మౌన రాక్షసి (సైలెంట్ కిల్లర్). దీని బారిన పడని కుటుంబాలు చాలా అంటే చాలా తక్కువ అని చెప్పవచ్చు. ఇటువంటి వారు క్యారెట్, తోట కూర రసాలను అప్పుడప్పుడూ తీసుకుంటూ ఉన్నట్లయితే చక్కెర వ్యాధి నియంత్రణలోనే ఉంటుంది.

కంటి సమస్యలు ఉన్న వారు క్యారెట్ రసం, మూత్రాశయం లో రాళ్ళు ఉన్నవాళ్ళు క్యారెట్, బీట్‌రూట్, దోసకాయ రసాలను అప్పుడపుడూ తీసుకుంటూ ఉంటే ఆరోగ్యానికి చాలా మంచిది.

**గమనిక:** ఈశీర్షికలో ప్రచురించిన వైద్యాలన్నీ ఆయా వ్యక్తుల అభిప్రాయాలు మాత్రమే. వీటిని వాడేముందు విజ్ఞులైన వైద్యులతో సంప్రదించి వాడితే శ్రేయస్కరం.

'వైద్య' ఉమా మహేశ్వర రావు ఫోన్ నెం.: 9440286854

# ప్రకృతిలో లభించే మొక్కలతో వైద్య చిట్కాలు

**ఆకలి బాగా పెరగాలంటే.....**

కొందరు ఆకలి వేయటం లేదు, ఏమీ తినబుద్ధి కావటం లేదు అని చెబుతూ ఉంటారు. ఈ సమస్య చిన్న పిల్లల్లో మరీ ఎక్కువగా ఉంటుంది. ఈ సమస్యకు పరిష్కారం మీ వంటింట్లోనే ఉంది. మీరు చేయవలసిందల్లా గుప్పెడు వాము (10 గ్రా.) తీసుకుని అందులో మట్టి, రాళ్ళు లాంటివి ఏవీ లేకుండా శుభ్రం చేసుకుని, వాటిని పెనంపైన దోరగా వేయించి, పొడి చేసుకోవాలి. ఆ తర్వాత 3–4 గ్రాముల ఇంగువ తీసుకుని, పొయ్యిపైన ఒక చిన్న గరిటలో పెట్టి వేడి చేసినట్లయితే అది కొద్దిగా పొంగుతుంది. అలా పొంగిన ఇంగువ ఆరిన తర్వాత ఉప్పు లాగా అయిపోతుంది. ఆ ఇంగువను తీసుకుని మీరు ముందుగా పొడిగా చేసుకున్న వాము పొడిలో కలుపి ఒక గాజు సీసాలో భద్రంగా ఉంచుకోవాలి. ఈ పొడిని రోజూ ఉదయం పరగడుపున, సాయంత్రం సంధ్యా సమయం (6గం.)లో నోట్లో వేసుకుని వేడి నీటిని సేవించాలి. ఇలా చేసినట్లయితే ఉదర సంబంధ రోగాలు దాదాపు అన్నీ తొలగి పోతాయి. బాగా ఆకలి వేస్తుంది. గోరువెచ్చని నీరు తీసుకోవటం తప్పనిసరి అని గుర్తుంచుకోండి. ఈ సమస్య నుండి విముక్తి అయ్యామని బద్ధకించకుండా అప్పుడప్పుడూ ఒక దాల్చిన చెక్క లవంగం లాంటివి నోట్లో వేసుకుని నములుతూ ఉంటే మంచిది. వీటిని పొడి తీసుకుంటున్న సమయంలో కూడా నోట్లో వేసుకంటూ ఉండాలి.

**చర్మంపైన ఏర్పడే దద్దుర్లకు నివారణ:**

కొంతమందికి ఒక్కోసారి తాము తిన్న ఆహార పదార్థాలు లేదా కొన్ని రకాల మాత్రలు, అక్కడి వాతావరణం..... ఇలా ఏవైనా సరే వారి శరీరానికి సరిపోని పరిస్థితుల వల్ల శరీరంపై పైత్యం (అలర్జీ) ఏర్పడుతుంది. అప్పుడు శరీరంపైన ఎర్రటి దద్దుర్లు వెడల్పుగా ఏర్పడుతాయి. ఇవి కొన్ని రకాల సూది మందులు తమ శరీరానికి ఒంటనప్పుడు కూడా జరిగే అవకాశముంటుంది. అందుకే పూర్వం, బహుశా ఇప్పుడు కూడా 'పెన్సిలిన్' ఇంజక్షన్ రోగికి ఇవ్వాల్సిన అవసరం ఏర్పడితే ముందుగా ఆ రోగికి పెన్సిలిన్ ఒంటబడుతుందో లేదో పరీక్షించిన తర్వాతే పూర్తి పెన్సిలిన్ ఇంజక్షన్‌ను ఇస్తారు. అటువంటి వ్యాధిగ్రస్తులు కొద్దిగా వాము తీసుకుని, అందులో పాత బెల్లం లేదా తాటి బెల్లం కలిపి రోట్లో వేసి మెత్తగా పొడి చేసిన తర్వాత వాటిని కలిపి కుంకుడు కాయ పరిమాణంలో మాత్రలుగా చేసుకుని ఒక గాజు సీసాలో భద్రపరచి ఉంచుకోవాలి. ఈ మాత్రలను రోజుకు రెండుసార్లు భోజనం చేసేటపుడు అన్నం ముద్దలో కలుపుకుని ఒక మాత్ర చొప్పున తీసుకుంటూ ఉంటాలి. ఇలా చేసినట్లయితే అలర్జీ నుండి బయట పడవచ్చు. ఇలా చేయటం వల్ల కడుపులోని నులి పురుగులు కూడా నశిస్తాయి. విరోచనం కూడా సాఫీ గా అవుతుంది. ఇది ఆకలి కలిగించేదిగా కూడా పని చేస్తుంది.

దద్దుర్లకే మరో వైద్య చిట్కా. వేప చెట్టు లేత ఆకులను తీసుకుని, వాటిని రోట్లో వేసి మెత్తగా నూరాలి. అవసరమనుకుంటే నూరేటపుడు ఒకటి రెండు చుక్కలు నీటిని జోడించవచ్చు. దంచగా తయారైన పేస్టుకు కొద్దిగా నువ్వుల నూనె కలిపి చర్మం పైన పూసినట్లయితే చర్మంపైన ఏర్పడ్డ దద్దుర్లు, మచ్చలు, ఇతర ఏవైనా చర్మ వ్యాధులు కూడా నివారించ బడతాయి.

కొంతమంది చిన్న పిల్లల్లో మరియు వయసు పై బడిన వారిలో జ్ఞాపక శక్తి నశిస్తూ ఉంటుంది. దీన్ని జ్ఞాపక శక్తి మందగించటం అంటారు. వీరిలో జ్ఞాపక శక్తిని పెంపొందించాలంటే అటువంటి వారికి ప్రతిరోజూ ఉదయం ఒక చెంచాడు తేనె, అందులో కొద్దిగా పెనంపైన దాల్చిన చెక్క వేయించి, దాన్ని పొడిగా చేసి, ఆ పొడిని తేనెలో కలిపి ఆ వ్యక్తి చేత నాకించినట్లయితే, జ్ఞాపక శక్తి వృద్ధి చెందుతుంది, మతిమరుపు సమస్యలు కూడా తొలగిపోతాయి.


'వైద్య' కొమెర జాజి

జ్ఞాపక శక్తిని పెంపొందించటానికి 'సరస్వతి ఆకులు" తెచ్చి, నీడలో ఆరబెట్టి వాటిని పొడిగా చేసి, అందులో పటిక బెల్లం లేదా తాటి బెల్లం కూడా కొద్దిగా కలిపి పొడిగా చేసుకుని, ఒక గాజు సీసాలో భద్రపరచుకోవాలి. ప్రతిరోజూ ఈ పొడిని ఒక స్పూను నోట్లో వేసుకుంటూ ఉన్నట్లయితే కూడా జ్ఞాపక శక్తి పెంపొందుతుంది. ఈ పని చెయ్యలేని వారు సరస్వతి ఆకులు పచ్చివి రోజుకో ఆకు చొప్పున తిన్నా కూడా మంచి ఫలితం ఉంటుంది. ఇంట్లో ఒక తొట్టిలో సర్వతి మొక్కను నాటుకుని రోజుకు ఒకటి రెండు ఆకులను తిన్నా కూడా మంచి ఫలితం పొందవచ్చు.

జ్ఞాపక శక్తి పెంపొందటానికి 'తులసి' ఆకులను తీసుకుని నీడలో ఆరబెట్టి, పొడి చేసుకుని ఒక సీసాలో భద్రపరచుకోవాలి. రోజూ ఒక చెంచాడు పొడిలో స్వచ్ఛమైన ఆవు నెయ్యి ఒక చెంచాడు వేసుకుని రోజూ పరగడుపున నోట్లో వేసుకున్నట్లయితే జ్ఞాపక శక్తి బాగా వృద్ధి చెందుతుంది.

జ్ఞాపక శక్తి పెంపొందటానికి మరో చిట్కా 'అశ్వగంధ'. దీన్నే పెన్నేరు గడ్డ అని కూడా అంటారు. 'పేరులేని రోగానికి పెన్నేరు గడ్డ వైద్యం' అని కూడా వైద్యులు సామెతగా చెపుతారు. ఈ పెన్నేరు గడ్డలను తెచ్చుకుని ఆవు పాలతో శుద్ధి చెయ్యాలి. శుద్ధి చేయడం అంటే రాత్రి పూట ఆ గడ్డలను ఒక పాత్రలో వేసి, అవి మునిగేంత వరకు ఆవు పాలను వేసి, నానబెట్టాలి. ఉదయమే ఆ పాలను పారబోసి, గడ్డను నీడలో ఆరబెట్టాలి. ఇలా మూడు రాత్రులు పాలలో నానబెట్టడం, మూడు పగళ్ళు ఎండబెట్టి నట్లయితే ఆ పెన్నేరు గడ్డ శుద్ధి చేయబడినట్లు అన్నమాట. ఆ తర్వాత ఆ గడ్డలను బాగా నీడలో / ఎండలో అయినా ఫర్వాలేదు బాగా ఎండిన తర్వాత మెత్తటి పొడిగా చేసి ఉంచుకోవాలి. ఆ తర్వాత ఒక గ్లాసు పాలలో ఒక చెంచాడు పొడి వేసుకుని త్రాగాలి. లేదా ఒక చెంచాడు పొడిలో మరో చెంచాడు స్వచ్ఛమైన ఆవు నెయ్యి వేసుకుని నోట్లో వేసుకో వాలి. ఈ రకంగా చేసినా కూడా జ్ఞాపక శక్తి పెంపొందుతుంది. అంతే కాక, తలకి చెందిన ఏవైనా సమస్యల వల్ల తల భారంగా ఉన్న వాళ్ళకు కూడా ఆ సమస్య తొలగి పోతుంది.

తలలో చుండ్రు సమస్య ఉన్న వాళ్ళు ఇంట్లో ఉన్న 'గసగసాలు' తీసుకుని, అందులో కొద్దిగా నీటి చుక్కలను చేర్చి మెత్తగా నూరిన తర్వాత ఆ పేస్టును తలకు పట్టించి ఒక గంట తర్వాత స్నానం చేస్తూ ఉన్నట్లయితే చుండ్రు పోవటంతో పాటు, వెంట్రుకలు రాలటం కూడా ఆగిపోతాయి.

**గమనిక:** ఈశీర్షికలో ప్రచురించిన వైద్యాలన్నీ ఆయా వ్యక్తుల అభిప్రాయాలు మాత్రమే. వీటిని వాడేముందు విజ్ఞులైన వైద్యులతో సంప్రదించి వాడితే శ్రేయస్కరం.

**'వైద్య' కొమెర జాజి, ఫోన్ నెం.: 9908411700**

## 'నేల తంగేడు' మొక్కతో ఆరోగ్య ప్రయోజనాలు

ఈ మొక్క నేలపైన పాకుతూ పెరుగుతుంది. 'తంగేడు' మొక్క భూమి నుండి 3 అడుగుల వరకు పెరిగి, పచ్చని పువ్వులు, కాయలు కలిగి ఉంటుంది. ఈ తంగేడు పూలను దసరా, బతుకమ్మ ఉత్సవాల్లో ఎక్కువగా ఉపయోగిస్తారు. 'నేల తంగేడు' భూమినుంచి ఎత్తుకు పెరగదు కానీ, భూమిపైన పాకుతూ పెరిగే మొక్క చిన్నగా కాయలు కాస్తుంది. ఈ మొక్క చాలా ఔషధ గుణాలు కలిగిన మొక్క

నేల తంగేడు ఆకులను గుప్పెడు తీసుకొని ఒక గ్లాసు నీటిలో వేసి, ఆ నీరు సగం అయ్యేంత వరకు కాచిన తర్వాత వడగట్టి ఆ కషాయాన్ని త్రాగినట్లయితే విరేచనాలు బాగా అవుతాయి. చాలా రోజులుగా మల విసర్జన చేయలేక బాధ పడుతున్న వారికి, మలబద్ధకం, అజీర్తి, జఠరాగ్ని సరిగా లేనివారు, వాతమున్న వారు, ఇది సులభమైన పరిష్కారం. కషాయం చేసుకోలేని వారు వీటి ఆకులను తెచ్చి నీడలో ఎండబెట్టి, బాగా ఎండిన తర్వాత పొడి చేసి పెట్టుకుని, మల విసర్జన సమస్యలు వచ్చినపుడు ఒక చెంచాడు పొడి నోట్లో వేసుకుని, నీటిని త్రాగినా ఇది ప్రభావ వంతంగా పని చేస్తుంది. ఈ నేల తంగేడు ఆకులను సేకరించి, కూర వండుకుని తిన్నా కూడా దాని ఫలితం ఇలాగే ఉంటుంది.



బాల నర్సయ్య, నల్గొండ జిల్లా


చాలా మంచి ఔషధ గుణాలు కలిగిన మొక్క కాబట్టి ఈ మొక్క కనిపించినపుడు దాని కాయలను సేకరించి, విత్తనాలు విస్తృతంగా వెదజల్లితే ఇటువంటి మొక్కలను అభివృద్ధి చేసిన వారవుతారు.

## 'సునాముఖి' మొక్కతో ఆరోగ్య ప్రయోజనాలు

ఈ సునాముఖి మొక్క కూడా నేల తంగేడు లాంటి ఆరోగ్య ప్రయోజనాలు కలిగిన మొక్క. ఇది పచ్చని పూలను కలిగి, నేల నుండి రెండు అడుగుల ఎత్తువరకు పెరిగే మొక్క. ఈ మొక్క మంచి ఆరోగ్య ప్రయోజనాలు కలిగిన మొక్క కావడంతో ఇటీవల కొందరు రైతులు 'సునాముఖి' ని తమ పొలంలో పండించి, మార్కెట్‌లో విక్రయిస్తున్నారు. ఔషధాల తయారీదారులు వీటిని కొనుగోలు చేస్తున్నారు.

ఈ సునాముఖి ఆకులను కూడా నేల తంగేడు ఆకుల కషాయం లాగానే కషాయం చేసుకుని త్రాగినా, పొడి చేసుకుని తిన్నా మంచి విరేచనకారిగా పని చేస్తుంది.

వాతం తగ్గించే మందులు తయారీదారులు సునాముఖి, నేల తంగేడు మొక్కలను బాగా ఉపయోగిస్తుంటారు. నేల తంగేడు మొక్క ఇటీవల అంతరించి పోతోంది కాబట్టి సునాముఖిని ప్రత్యామ్నాయంగా ఉపయోగిస్తున్నారు వైద్యులు. అందుకే ఈ మొక్కలు ఎవరికి కనపడ్డా వాటిని పరిరక్షించడానికి మీవంతు తప్పక కృషి చేయవలసింది.●







**గమనిక:** ఈశీర్షికలో ప్రచురించిన వైద్యాలన్నీ ఆయా వ్యక్తుల అభిప్రాయాలు మాత్రమే. వీటిని వాడేముందు విజ్ఞులైన వైద్యులతో సంప్రదించి వాడితే శ్రేయస్కరం.

'వైద్య' బాల నర్సయ్య, ఫోన్ నెం.: 6303903400

**పల్లెసృజన వారికి అభివాదములు,**

సాంప్రదాయ పద్ధతిలోనే సాంకేతికతతో కూడిన చిన్న చిన్న పరికరాలను వెలుగులోకి తెస్తున్నందుకు పల్లెసృజన బృందానికి మా కృతజ్ఞతలు. కలుపు తీయటానికి మార్కెట్‌లో ఎన్నో చిన్న చిన్న పరికరాలు వచ్చాయి, వాటిని తీసుకుని పని చేస్తున్నాము కానీ, అంత సమర్ధవంతంగా అనిపించలేదు. మీరు ఇటీవల రైతు లోకానికి పరిచయం చేసిన 'బుష్ వీడర్' తెప్పించుకుని చూశాను. కలుపును వేర్లతో సహా పెకిలించడం చాలా సంతోషం అనిపించింది. ఇలాంటి చిన్న చిన్న పరికరాలు ప్రస్తుతం రైతులకు చాలా అవసరం. ఇలాంటి పరికరాలను మరిన్ని వెలుగులోకి తెచ్చి అందరికీ అందించాలని కోరుకుంటున్నాము.

**– మాధవి, ఖమ్మం.**

**ధన్యవాదములు మాధవి గారు,**

మేము అందించిన బుష్ వీడర్ మీకు సంతృప్తి కలిగించినందుకు మాకూ ఆనందంగా ఉంది. ఇలాంటి పరికరాలను వెలుగులోకి తీసుకు రావటానికి మేము ప్రయత్నిస్తునే ఉంటాము. మరిన్ని పరికరాలను, వాటిని తయారు చేసే ఇన్నోవేటర్లను వెతకటంలో మరింత శ్రద్ధ వహిస్తాము.

**– ఎడిటర్**

**వీరరాఘవ రెడ్డి గారికి,**

నమస్కారములు. రైతు లోకానికి మీరు చేస్తున్న, అందిస్తున్న నూతన విధానాలు మాకెంతగానో నచ్చాయి. రసాయన రహిత వ్యవసాయం చేసేందుకు మీరు చేస్తున్న కృషి అమోఘం. మాకు ఇటీవల జరిగిన ఒక చిన్న సంఘటనను గురించి మీకు తెలియజేయాలని మా ఆశ. "మాది అనంతపురం జిల్లా, తాడిపత్రి సమీపంలో గల ఒక చిన్న గ్రామం. ఇటీవల నేను గమనించింది ఏమిటంటే, మా తాడిపత్రి పట్టణంలో గతంలో 5–10 రసాయన ఎరువులు, క్రిమి సంహారక మందులు అమ్మే షాపులు ఉండేవి. అవి ఇప్పుడు 40–50కి పైగా తయారయ్యాయి. అయినా ఇటీవల మిర్చ పంటకు ఆకు ముడత తెగులు వస్తే ఎన్నో షాపులు తిరిగాము, ఒక్కోరు ఒక్కో రకం మందు పేరు చెప్పి వాటిని మాకు అంటగడుతున్నారు. అయినా ఫలితం మాత్రం శూన్యం. అందుకే 'పల్లెసృజన' సలహాతో మేము ఒక 5–6 మంది రైతులము హైదరాబాద్‌కు వచ్చి, మిమ్మల్ని కలిసి, రసాయన రహితంగా వ్యవసాయం చేసే పద్ధతులలో మీరు చెప్పిన వాటిలో ఒక పద్ధతిని మీ సమక్షంలో నిర్ధారణ చేసుకొని, వచ్చే పంట కాలం నుండే ఆచరించాలి అనుకుంటున్నాము. మీరు మాకోసం సమయం కేటాయించి, ఎప్పుడు రమ్మంటే అప్పుడు వస్తాము. ధన్యవాదములు".

**– విజయ భాస్కర రెడ్డి, తాడిపత్రి. 90004 44212**

**విజయ భాస్కర రెడ్డి గారూ,**

రసాయన రహిత వ్యవసాయం అందరు రైతులు పాటించాలని మా ప్రయత్నం మేము చేస్తూనే ఉన్నాము. అందులో మట్టి వ్యవసాయ పద్ధతి, మూలికా పురుగు మందులు, ఎవరికి వారే స్వయంగా వ్యవసాయ వ్యర్థాలతో కంపోస్టు ఎరువును తయారు చేసుకునే పద్ధతులు లాంటివి ఎన్నో మీతో పంచుకుకో గలము. ఈ సంవత్సరం మేమో ప్రణాళిక వేసుకుని 'పల్లెసృజన'తో అనుబంధం ఉన్న రైతులను కొందరిని సేకరించి, ఒక్కొక్కరు మేము చెప్పిన ప్రకారం వ్యవసాయం చెయ్యటానికి ఒకటి లేదా అర ఎకరం కేటాయించేలా చేసుకుని, ఈ పద్ధతి వల్ల జరిగే లాభాలు, ఆ పంట రుచి, రంగు, నాణ్యత, దిగుబడి అన్నింటిలో గల తేడాలను ప్రయోగాత్మకంగా చూపించే ఏర్పాటు చెయ్యాలని మేము కూడా అనుకుంటున్నాము. మీలాంటి రైతులు సహకరిస్తే. ఈ పద్ధతి ఈ సంవత్సరం చేయాలని అనుకుంటున్నాము. మీరు ఎప్పుడైనా 'పల్లెసృజన' కార్యాలయాన్ని సందర్శించ వచ్చు. వచ్చే రెండు మూడు రోజుల ముందు మాకు సమాచారం ఇచ్చినట్లయితే మీకు అందుబాటులో ఉండగలము.


## FORM IV

***Statement about ownership and other particulars about newspaper (PALLE SRUJANA)***

| | | | |
|---|---|---|---|
| 1. | Place of publication | : | **102, Vayupuri, Sainikpuri Post,**<br>Malkajgiri Mandal, Medchal-Malkajgiri Dist. –500094. Teelangana |
| 2. | Periodicity of its publication | : | **Bi-Monthly** |
| 3. | Printer's Name | : | **P. Ganesham** |
| | Nationality | : | Indian |
| | Address | : | 102, Vayupuri, Sainikpuri Post,<br>Malkajgiri Mandal, Medchal-Malkajgiri Dist. –500094. Telangana |
| 4. | Publisher's Name | : | **P. Ganesham** |
| | Nationality | : | **Indian** |
| | Address | : | 102, Vayupuri, Sainikpuri Post,<br>Malkajgiri Mandal, Medchal-Malkajgiri Dist. –500094. Telangana |
| 5. | Editor's Name | : | **J. Seshi Mohan** |
| | Nationality | : | **Indian** |
| | Address | : | 2-1-513/2, Nallakunta, Hyderabad - 500 044. |
| 6. | Names and addresses of individuals who own the newspaper and partners or shareholders holding More than one per cent of the total capital. | | |

I, **P. GANESHAM**, hereby declare that the particulars given above are true to the best of my knowledge and belief.

Date28-02-2017

**Signature of Publisher**

# అలుపు లేకుండా కలుపు తీసే పరికరం
# కుర్ఫీ



ఇన్నోవేటర్
**నిహాల్ అత్తర్**
పూణే, మహారాష్ట్ర

## కుర్ఫీ ప్రత్యేకతలు:

1. సాధారణంగా మహిళలు కూర్చుని లేదా వంగుని కలుపు తీయటం వల్ల విపరీతమైన అలసట, నడుం నొప్పులకు గురౌతారు.
2. అలా పని చేయటం వల్ల కలుపు తీసే పని వేగంగా జరగదు.
3. కలుపు తీయటానికి ప్రధానంగా మహిళా కూలీలే అవసరం.
4. ఒక వయసు దాటిన తర్వాత కూర్చోలేరు కాబట్టి కలుపు తీసే పని చేయటం కష్టం.
5. ఈ 'కుర్ఫీ' పరికరంతో చిన్న పిల్లవాడి నుండి, వయసు మీరిన మగ లేదా ఆడ ఎవరైనా సరే కలుపు తీయవచ్చు.
6. కూర్చోవటం, వంగటం లాంటి అవసరం లేకుండా నిల్చునే, అలుపు లేకుండా కలుపు తీయవచ్చు.
7. పదిమంది చేసే పనిని కేవలం ఇద్దరితో పూర్తి చేయవచ్చు. కాబట్టి 80 శాతం వరకు కలుపు తీసే కూలీలు ఆదా.
8. ఏ పైరులోనైనా సరే సులభంగా కలుపు తీసుకోవచ్చు.
9. కేవలం మహిళలే కలుపు తీయాల్సిన అవసరం లేదు.









వివరాలకు సంప్రదించండి
పల్లెసృజన
77, వాయుపురి, సైనిక్‌పురి పోస్ట్, సికింద్రాబాద్ - 500 094.
ఫోన్ : 040-40253096, సెల్ : 8125799904
E-mail : anchor@pallesrujana.org Visit us : www.pallesrujana.org
హనీబీ
NATIONAL INNOVATION FOUNDATION
E-mail : info@nifindia.org www.nifindia.org
Toll Free : 1800 233 5555

పల్లెసృజన వెలుగులోకి తెచ్చిన గ్రామీణ ఆవిష్కరణలు

# కలుపు సులువుగా వేర్లతో సహా తీసే పరికరం
# బుష్ వీడర్



ఇన్నోవేటర్
**నిహాల్ అత్తర్**
పూణే, మహారాష్ట్ర

## బుష్ వీడర్ ప్రత్యేకతలు:

1. నాణ్యమైన స్టీలు (స్ప్రింగ్ స్టీల్)తో, లేజర్ కట్టింగ్ ద్వారా తయారు చేయబడినది కాబట్టి మన్నిక ఎక్కువ.
2. చేతికి అనువుగా, నాణ్యతతో కూడిన చెక్కపిడి అమర్చబడింది.
3. తక్కువ బరువు, ఎక్కువ సామర్థ్యతతో పని చేసే పరికరం.
4. కొడవలితో 2-3 నిమిషాలు తొలగించే కలుపును ఈ బుష్ వీడర్‌తో 2-3 సెకండ్లతో వేర్లతో సహా పెకిలించి తీసివేయొచ్చు.
5. తక్కువ శ్రమతో కలుపును సమూలంగా తీసివేసే పరికరం.





### కష్టమైన పనులు సులభంగా చేసేందుకు
# 'స్కైతి' కొడవలి - గొడ్డలి

## 'స్కైతి' ప్రత్యేకతలు:

1. నాణ్యమైన స్టీలు (స్ప్రింగ్ స్టీల్) తో, లేజర్ కట్టింగ్ ద్వారా తయారు చేయబడినది కాబట్టి మన్నిక ఎక్కువ, పదును ఎక్కువ.
2. చేతికి అనువుగా, నాణ్యతతో కూడిన, తేలికైన ఇనుప గొట్టం అమర్చబడింది.
3. తక్కువ బరువు, ఎక్కువ సామర్థ్యతతో పని చేసే పరికరం.
4. ఎత్తయిన చెట్లకున్న అనవసరమైన లేదా ఎండిన కొమ్మల్ని నరికి వేయాలంటే చాలా కష్టంతో కూడుకున్న పని ఈ 'స్కైతి' తో చాలా సులభంగా చేయవచ్చు.
5. పొలం గట్లు అనవసరపు పిచ్చి మొక్కలు, కంప చెట్లతో పెరిగిపోతున్నపుడు ఈ 'స్కైతి'తో సులభంగా శుభ్రం చేసుకోవచ్చు.



రైతు ముచ్చట రైతు ముచ్చట



వివరాలకు సంప్రదించండి
పల్లెసృజన
77, వాయుపురి, సైనిక్‌పురి పోస్ట్, సికింద్రాబాద్ - 500 094.
ఫోన్ : 040-40253096, సెల్ : 8125799904
E-mail : anchor@pallesrujana.org Visit us : www.pallesrujana.org
హనీబీ
NATIONAL INNOVATION FOUNDATION
E-mail : info@nifindia.org www.nifindia.org
Toll Free : 1800 233 5555

PALLE SRUJANA Telugu Bi-monthly January - February 2024 RNI No. TELTEL 2012/74620

# పల్లెసృజన

## పాత సంచికలు కావాలా?

ఒక్కో సంచిక రూ. 30/-లు మాత్రమే



పల్లెసృజన సభ్యులు కండి, పల్లె జ్ఞానాన్ని వ్యాపింపజేయండి. సభ్యులుగా చేరాలనుకున్నవారు చందా కట్టి, మీ చిరునామాను స్పష్టంగా 9866001678 కి పంపడం మరవకండి.

పల్లెసృజన, 102, వాయుపురి, సైనిక్‌పురి పోస్ట్, సికింద్రాబాద్ - 500 094. ఫోన్ : 040-40253096

లేదా నేరుగా ఈ బ్యాంక్ లో జమ చేయండి.

M/s Pallesrujana, Canara Bank, Sainikpuri, Secunderabad.
SB A/c No. 30232200019150, IFS Code : CNRB0013023

లేదా

PhonePe

"Phone Pe" no 9866 00 1678

QR code for Phone Pe

**సభ్యత్వ వివరాలు (ఒక సంవత్సరానికి)**

| వివరములు | వ్యక్తిగతం | లైబ్రరి |
|---|---|---|
| మామూలు పోస్టు ద్వారా | 200/- | 1000 |
| రిజిష్టరు పోస్టు ద్వారా | 320/- | 1120/- |

'గూగుల్ పే/ ఫోన్ పే' చెయ్యాలనుకున్న వారు 9652801700 నెంబరుకు లేదా ఈ క్యుఆర్ కోడ్ ద్వారా పంపి మీ చిరునామా ఎస్ఎంఎస్ లేదా వాట్స్‌యాప్‌లో పంపండి.